వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 09, జులై, 2023 16 పేజీలు





# కబడ్దార్ కేసీఆర్

## నీవు కేంద్ర నిఘా నీడలో ఉన్నావ్..

ఖబర్దార్ కేసీఆర్ నీ అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కేసీఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కేసీఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

ప్రభాతవార్త- హన్మకొండ

2 లో..

- దేశంలో అతిపెద్ద అవినీతి సర్కార్ కేసీఆర్‌దే
- స్కాంల నుంచి బయటపడడానికే కేసీఆర్ కొత్త నాటకాలు
- అవినీతిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల పోటీ
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను తుడిచిపెట్టేస్తాం
- ఉదయం నుంచి సాయంత్రం వరకు నన్ను తిట్టడమే కేసీఆర్ పని
- ఆరు నూరైనా తెలంగాణలో గెలిచితీరుతాం
- ఓరుగల్లు విజయసంకల్ప సభలో ప్రధాని మోడీ
- రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు పీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- జన సంద్రంగా ఓరుగల్లు
- బిజెపి విజయసంకల్ప సభ సక్సెస్
- కాషాయమయమైన కాకతీయ నగరం
- భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు
- కేంద్ర, రాష్ట్ర పోలీసుల పహారాలో సభ



భద్రకాళి అమ్మవారి సేవలో ప్రధాని మోడీ



### ప్రధాని పర్యటనకు మూడంచల భద్రత

ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



### జన సంద్రంగా ఓరుగల్లు

విజయసంకల్ప సభ సక్సెస్
కాషాయమయమైన కాకతీయ నగరం

# కబడ్దార్ కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని నీళ్లు, నిధులు, నియామకాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించకుండా మోసం చేసిందన్నారు. కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. గిరిజనుల మైనార్టీల రిజర్వేషన్లతో పాటు తెలంగాణలో ఉన్న రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోక పోగా బ్యాంకులో అప్పులు పెరిగాయన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణలోని రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానని మోసం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుటా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రాజెక్టుల నిర్మాణాలు కమీషన్లు, పర్సంటేజీల పేర వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుందని ధ్వజమెత్తారు. గత కాంగ్రెస్ పరిపాలనలో అవినీతి అక్రమాలు జరిగాయని నేడు బిజెపిపై రెండు పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి బిజెపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే అట్టి నిధులు తామే ఇస్తున్నట్లు కేసీఆర్ ప్రభుత్వం మభ్య పెడుతున్నదన్నారు. గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను మంజూరి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో పట్టణాల అభివృద్ధికి స్మార్ట్ సిటీ అమృత్‌సర్‌లాంటి పథకాలను ప్రవేశపెట్టి సమగ్ర పట్టణాలాభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తుందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఓరుగల్లు పట్టణానికి సైతం అమృత్‌సర్ స్మార్ట్ సిటీగా గుర్తించి చారిత్రాత్మకమైన పర్యాటక కేంద్రాలు అయిన రామప్పలాంటి ప్రాంతాలకు అధిక నిధులు కేటాయిస్తున్నామన్నారు. అందులో భాగంగానే హన్మకొండ నగరంలో ఉన్న వెయ్యి స్తంభాల ఆలయానికి నిధులు కేటాయించామని, చారిత్రాత్మకమైన రామప్ప యునెస్కో గుర్తించడం అందులోనే భాగమేనని తెలిపారు.

కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్లను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా ఎగురవేస్తామన్నారు. అందుకు బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ తాను సామాన్య కార్యకర్తగా బిజెపి పార్టీలో ఎదిగానని తనను కరీంనగర్ ప్రజలు ఎంపిగా గెలిపించారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, అమిత్‌షా ఆశీస్సులతో తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు ఎంపిగా తెలంగాణ, రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన పార్టీకి తన జన్మంత రుణపడి ఉంటానని బండి సంజయ్ భావోద్వేగంగా మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఓరుగల్లు పర్యటనకు ప్రధాని ఏ మొకం పెట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాజీపేటలో నేడు రైల్ వ్యాగన్ తయారీ పరిశ్రమను శంకు స్థాపన చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి వచ్చారన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల భూమి పూజ చేయడానికి వచ్చారని తెలంగాణకు ప్రధాని మోడీ వచ్చినప్పుడల్లా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మొకం చాటేస్తున్నారన్నారు. మోడీ అంటేనే సీఎం కేసీఆర్‌కు జ్వరం వస్తుందని బండి సంజయ్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపి.బి.అరవింద్, ఎమ్మెల్యేలు రఘునందన్, ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు లక్ష్మణ్, డికే.అరుణ, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జి తరుణ్‌చుగ్, రాష్ట్ర నేతలు గరికపాటి మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర, వివిధ జిల్లాల బిజెపి నేతలు పాల్గొన్నారు. ఈ విజయ సంకల్ప సభకు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

### తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్దే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

### రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు

అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలతో పాటు భారతదేశం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలంగాణ సమగ్రాభివృద్ధికి కేంద్రం అన్నిరకాలుగా సహకరిస్తుందని భారత ప్రధాని నరేంద్రమోడి అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో భాగంగా శనివారం పీఎం మోడి ఓరుగల్లు పర్యటన సందర్భంగా సుమారు రూ.6100కోట్ల విలువ గల మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. సుమారు రూ.5500 కోట్ల విలువ చేసే 176 కిలో మీటర్ల జాతీయ రహదారితో పాటు కాజీపేటలో రూ.500 కోట్ల విలువ చేసే రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్‌కు భూమి పూజ చేశారు. మొదటగా ప్రధానమంత్రి ప్రత్యేక హెలిప్యాడ్ ద్వారా మామునూరుకు చేరుకొని అక్కడి నుండి రహదారి ద్వారా చారిత్రాత్మకమైన భద్రకాళి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేస్తూ భారతదేశ దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర చాలా కీలకమన్నారు. తెలుగు ప్రజల సామర్థ్యం ఎప్పుడు భారతదేశ సామర్థ్యాన్ని పెంచుతూనే ఉందన్నారు. భారతదేశ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడంలో తెలంగాణ పాత్ర గణనీయంగా ఉందని ప్రధాని వాఖ్యానించారు. ప్రపంచంలోనే నేటి నవ యవ్వన భారతదేశం శక్తివంతగా 21వ శతాబ్దపు మూడవ దశకం స్వర్ణమయంగా మారిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొమ్మిదేళ్ల తెలంగాణలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రధాని ప్రస్తావించారు. నేడు 6వేల కోట్లకు పైగా విలువ చేసే ప్రాజెక్టులతో తెలంగాణలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల నెట్ వర్క్ 2500 కిలో మీటర్ల నుంచి 5వేల కిలో మీటర్లకు పెరిగిందని గుర్తు చేశారు. మరో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారి నిర్మాణం వివిధ దశలలో పురోగతిలో ఉందని ప్రధాని గుర్తు చేశారు. భారత్ మాల ప్రాజెక్టులో భాగంగా డజన్ల కొద్ది కారిడార్లు నిర్మాణంలో ఉన్నాయని అందులో అనేకం తెలంగాణ గుండా వెళుతున్నాయన్నారు. హైదరాబాద్ ఇండోర్ ఆర్థిక కారిడార్, చెన్నై, సూరత్ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ పనాజీ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ విశాఖపట్నం ఇంటర్ కారిడార్‌ను ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ చుట్టు పక్కల ఉన్న అనేక ఆర్థిక ప్రాంతాలకు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం కేంద్రంగా ఉందని, నేడు శంకుస్థాపన చేసిన నాగపూర్ విజయవాడ కారిడార్‌లోని మంచిర్యాల, వరంగల్ సెక్షన్ గురించి మాట్లాడుతూ తెలంగాణకు అటు మహారాష్ట్ర తోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌తోనూ మరింత మెరుగైన అనుసంధానత కలిగిస్తుందని మరోవైపు మంచిర్యాల వరంగల్ మధ్య దూరం తగ్గుతుందని ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి పలుకుతుందన్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది పేదలు ఉన్నారని చాలా కాలంగా వారు నిర్లక్ష్యానికి గురయ్యారని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రంలో బహుళ రవాణా అనుసంధానతకకు ఈ కారిడార్ మార్గ నిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ వరంగల్ సెక్షన్‌ను 4 లైన్ల రహదారిని మార్చడం వల్ల హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్‌గా, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ ఎస్ఇజడ్ ఎక్కువగా లబ్ది పొందుతాయన్నారు. చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి ఈ రహదారి తోడు అవ్వడమే కాకుండా నేడు భూమి చేసి రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ వలన స్థానికులకు 3వేల నుండి 10వేల వరకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రధానమంత్రి వివరించారు. మేక్ ఇండియా ప్రచార ఉద్యమం గురించి ప్రస్తావిస్తూ తయారీ రంగం దేశంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. బిఎల్ఐ పథకం ద్వారా తయారీ రంగానికి ప్రోత్సాహం లభించిందని తెలంగాణలో ఈ పథకం కింద 50కి పైగా పెద్ద సంస్థలు లబ్ధి పొందుతున్నాయన్నారు. భారత దేశం ఈ సంవత్సరంలో రక్షణ రంగ ఉత్పత్తి ఎగుమతులలో రికార్డు సృష్టించిందని 9 సంవత్సరాల కిందట వెయ్యి కోట్లకు ఉన్న రక్షణ రంగ ఉత్పత్తులు ఇప్పుడు 16 వేల కోట్లకు దాటాయన్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే భారత్ డైనమిక్ కూడా లబ్ధిపొందడాన్ని ఈ సందర్భంగా పీఎం గుర్తు చేశారు. జాతీయ రహదారులే కాకుండా భారతీయ రైల్వేలు కూడా సరికొత్త రికార్డును నెలకొల్పాయని అనేక మైలు రాళ్లు దాటుతున్నాయని మేక్ ఇన్ ఇండియా వందే భారత్ రైళ్లను ప్రధాని గుర్తు చేశారు. భారతీయ రైల్వేలు వేలాది ఆధునిక కోచ్‌లు లోకోమేటివ్‌లు తయారీ చేశాయని చెబుతూ కాజీపేటలో ఈ రోజు శంకుస్థాపన చేసిన రైల్వే తయారీ యూనిట్ మేక్ ఇన్ ఇండియాకు సరికొత్త జీవం పోస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రాత్మకమైన ఓరుగల్లులో రైల్వే వ్యాగన్ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి దొరకడమే కాకుండా సబ్‌కా హాత్, సబ్‌కా వికాస్‌కు అభివర్ణంగా సూచించారు. సమగ్రాభివృద్ధిలో తెలంగాణ ప్రజలు భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ డా.తమిళసై సౌందర్యరాజన్, కేంద్ర రోడ్డు, రవాణా జాతీయ రహదారుల శాఖా మంత్రి శ్రీనితిన్‌గడ్గరి, కేంద్ర పర్యటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపి బండి సంజయ్, డి.అరవింద్, ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, బిజెపి పార్టీ అగ్రనేతలు తరుణ్‌చుగ్, జాతీయ ఓబీసీ బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్, డి.కే. అరుణ, రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### అమ్మవారి సేవలో ప్రధాని మోడీ

వరంగల్ పర్యటనలో భాగంగా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వరంగల్‌లోని మామునూరుకు చేరుకున్న మోడీ అనంతరం భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గోసేవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భద్రకాళి ఆలయం చుట్టూ ప్రధాని ప్రదక్షిణ చేశారు. అక్కడి నుండి విజయ సంకల్ప సభకు ప్రధాని మోడీ బయల్దేరారు.

### ప్రధాని పర్యటనకు మూడంచల భద్రత

ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇద్దరు డీఐజీలు వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు 12మంది ఎస్పీలు, 25మంది అదనపు ఎస్పీలు, 85 మంది ఏసీపీలు, 150 మంది సీఐలు, 600 ఎస్సైలతో కలిపి పది వేల మంది ఈ బందోబస్తులో పాల్గొన్నారు. ప్రధాని వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హన్మకొండ నగరాలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. మూడు దశాబ్దాల తర్వాత దేశ ప్రధాని వరంగల్‌కు వచ్చిన నేపథ్యంలో పోలీసులు అదే స్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. 29 సంవత్సరాల క్రితం పీవీ నరసింహారావు ప్రధానిగా వరంగల్‌కు రాగా శనివారం మోడీ వరంగల్‌కు వచ్చారు.

### జన సంద్రంగా ఓరుగల్లు

బీజేపీ విజయ సంకల్ప సభతో ఓరుగల్లు నగరం జనసంద్రంగా మారింది. 30 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత వచ్చిన ప్రధాని నరేంద్రమోదీని చూడడానికి ఉమ్మడి జిల్లా నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నగరమంతా కాషాయదళంతో నిండిపోయింది. హన్మకొండ, కాజీపేట, వరంగల్ ట్రైసిటీస్ మొత్తం భారీ ర్యాలీలతో హోరెత్తాయి. ఈ సభకు కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు తమ ఆధీనంలోకి తీసుకొని భారీ బందోబస్తు ఏర్పాటు చేశాయి. స్థానిక సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మోడీ పర్యటన సందర్భంగా కమ్యూనిస్టు, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నేతలను ఒక రోజు ముందుగానే అదుపులోకి తీసుకొని స్టేషన్‌లోకి తరలించడంతో పాటు కొంత మందిని హౌజ్ అరెస్టులు చేశారు. సభ సక్సెస్‌తో ఓరుగల్లు బిజెపి శ్రేణుల్లో నూతనోత్తేజం వచ్చింది. మొదటగా గత రెండు రోజులుగా వర్షాభావ పరిస్థితులు ఓరుగల్లు బిజెపి నేతల మధ్య సమన్వయం లేకపోవడం ప్రధానమంత్రి మోడి విజయోత్సవ సభ విజయవంతం అవుతుందో లేదో అనే అనుమానాలు ఉన్నాయి. కానీ అందుకు భిన్నంగా సభ జరిగిందని ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా బిజెపి అధినాయకత్వం నియోజకవర్గాలకు ఇంచార్జిలుగా నియమించి కార్యకర్తలను సభకు తరలించారు.



# సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ రాజశేఖరరెడ్డి

**గార్ల, జులై 8 ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పటిష్టంగా అమలు చేసిన ఘనత, ప్రధాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్‌పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, గుండా వెంకటరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. వెస్సార్ 74వ జయంతి సందర్బంగా శనివారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని వైఎస్సార్ కృష్ణగౌడ్ అద్యక్షతన, సీతంపేటలోని వైఎస్సార్ విగ్రహానికి నాగమణి అద్యక్షతన వేర్వేరు కార్యక్రమాల్లో వారు పూలమాలలు వేసి ఘనంగా



నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు వరాట్లాడుతు వైఎస్సార్ ముఖ్యమంత్రి హయాంలో ఉచితక రెంట్‌పై మొదటి సంతకం చేసి ఇచ్చిన మాట నిలుపుకున్నారని, సాగు,తాగు నీటికి పెద్దపీటవేసి రైతన్నల అభ్యున్నతికి కృషి చేసి అండగా నిలిచారన్నారు. ఇంది.ర మ్మఇండ్లు, నిరు పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంటు. పోడు సాగుదారులకు పట్టాలు, వైద్యరగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆరోగ్యశ్రీ, 108వాహనాలు, అన్నివర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బాపనపల్లి సుందర్, జవ్వాజి శ్రీనివాస్, పందుల నారాయణ, గూగుల్‌హరి, కోలకుమార్, బిక్షపతి, బాదావత్‌రవి, బయ్యాసురేష్, మీరాపటాన్, నానిగౌడ్, మెరుగు వినోద, వీరస్వామి, వెంకటేశ్వర్లు, జంగయ్య, హథిరాం, నాగేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, సాయికుమార్, అశోక్‌కుమార్, రాహుల్‌నాయక్, పడ్తియా,హౌసింగ్‌నాయక్, బొడ్డు నరసింహరావు, భావ్‌సింగ్, గోదాల మోహన్‌రెడ్డి, వీర్యా, భద్రు, రాంకీ, శివ, ఎల్లయ్య, వెంకటరెడ్డి, తదితరులున్నారు.

## గర్మిళ్లపల్లిలో 'కడియం' జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**ఐనవోలు,జులై08,ప్రభాతవార్త**

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో సర్పంచ్ గండి మల్లిక రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి 73వ జన్మదిన వేడుకలను కే క్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్బంగా సర్పంచ్ గండి మల్లిక రమేష్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి 13మంది చేరారు.చేరిన వారిలో శంకపల్లి వెంకటాద్రి,టేకుమట్ల రమేష్,శంకపల్లి సాయిలు,రాకేష్,రాజు,శంకపలి ల్ల రాజు,సాంబరాజు,కోతి లిఖిత్,కోతి శ్రీకాంత్,కోతి శ్రావణ ్ ,అఫ్జల్ మైనోద్దీన్‌లు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి



**గార్ల, జులై8 ప్రభాతవార్త:**

వానకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్రప్రధానకార్యదర్శి మాళోత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామాలలో పారిశుద్యం చేపట్టి, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రత, తసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా దోమలనివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు శివ, తరుణ్, నవీన్, అనిల్, రాధ, హన్షి, బలరాం, బీగ్జి, సాల్కి, తదితరులున్నారు.

## ప్రధాని మోడీకి స్వాగతం పలికిన గంట రవికుమార్

**వరంగల్ జూలై8 ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు బారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంధర్బంగా మామునూర్ ఎయిర్‌ఫోర్ట్‌లో వరంగల్ తూర్పు బిజెపి నాయకులు గంట రవికుమార్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మామునూర్ ఎయిర్‌ఫోర్ట్ నుండి పిఎం కాన్వాయ్‌తో నిర్ణీత సంఖ్యలో అనుమతించిన నేతలతో వరంగల్ భద్రకాళి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని అక్కడినుండి హన్మకొండల జరిగిని విజయ సంకల్ప సభకు విచ్చేశారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**మానకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్రపోషించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. తొలిపొద్దు పర్యటనలో భాగంగా శనివారం వేకువజామున మానకొండూర్ మండలంలోని ఈదులగట్టెపల్లి, అన్నారం, పచ్చునూర్, లక్ష్మీపూర్, జగ్గయ్యపల్లి, వెల్ది గ్రామాలలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పల్లెల్లో విస్తృతంగా పర్యటించి కళ్యాణలక్ష్మి, సీఎమ్మార్ రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అన్నారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక శ్రవణ్ అనే ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల వేరువురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.4లక్షల రూపాయల చెక్కులను బాధిత కుటంబ సభ్యులకు ఎమ్మెల్యే రసమయి, జివిఆకర్ అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కలేని విధంగా అనేక పథకాలు అమలుచేసి, రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం పాటుపడుతున్న గొప్పనేత అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, రాబోయేరోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రమాదేవి, బోట్ల కిషన్, అర్చనభగవాన్‌రెడ్డి, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, వసంతవీరయ్య, దీపలక్ష్మణ్, రామంచ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, రుద్రవరం పద్మప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాపాక రాజేశ్వర్, రమణయ్య, రంగస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రత్యేక పూజలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీజేపీ జిల్లా ఇంచార్జి ఎన్‌విఎస్.ప్రభాకర్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యువమోర్చా, దళితమోర్చా అధ్యక్షుడు ప్రదీప్‌యాదవ్, శ్రీహరి, రమేష్‌పటేల్, కొంద్ర సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ఆల్సర్ నొప్పి బరించలేక వ్యక్తి ఆత్మహత్య



**నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త**

గత ఆరు నెలలుగా ఆల్సర్ నొప్పితో బాదపడుతూ ఆ ఇబ్బందిని భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొండాయిల్ పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన రాదారపు నవీన్ కుమార్ వ్యవసాయ పనులతో జీవనం కొనసాగిస్తున్నారు. గత ఆరు నెలల నుండి ఆల్సర్ కడుపులో నొప్పితో బాదపడుతూ ఎన్ని ఆసుపత్రుల్లో మందులు వాడిన ఆరోగ్య సమస్య తగ్గక పోవడంతో మనస్థాపం చెంది, శనివారం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గుర్తు తెలియని పురుగుల మందు సేవించి మోటర్ సైకిల్‌పై ఇంటికి తరిగి వచ్చి మోటర్ సౌకిల్ నుండి కిందపడిపోయాడు. ఇది గమనించిన మృతుని చిన్న సోదరుడు వెంకటేష్ నోటి నుండి పురుగుల మందు వాసన రావడాన్ని గమనించి వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. అప్పటికే విషమించడంతో నర్సంపేట ఆసుపత్రిలో మృతిచెందాడు. మృతుని తండ్రి రాదారపు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్ పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు



**నెక్కొండ, జులై 8, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ నిరవదిక సమ్మెలో మండల అధ్యక్షులు భూక్య నరేష్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేఆళ్లను తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం సరికాదని గ్రామీణ ప్రాంతాలలో పరిశుద్యం త్రాగునీరు సరఫరా ఇతర పనుల్లో పాల్గొంటున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఇన్ని రోజులు చెల్లించాలని జీతాలతో పనిచేసే ఈ రోజు ఈ రోజు అధికారులు తక్షణమే వీధుల్లోకి హాజరు కాకపోతే మీ ప్లేస్‌లో ఇంకొకరిని పెట్టి పని చేయించుకుంటామని బెదిరింపులు చేస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఈ నిరవదిక సమ్మె కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దతు తెలపడానికి విచ్చేసిన ఎంఎస్ఎఫ్ తెలంగాణ ఉపాధ్యక్షులు మామిడి కరుణాకర్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి చెలకపల్లి వీరస్వామి, సీనియర్ కారోబార్ గజ్జల శివరాజు, బాష, గుగులోతు రవి, సతీష్, కృష్ణ వెంకటేశ్వర్లు, బర్ల రాజు, మాదారు రాకేష్, సంతోష్, రాజు, బీమా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేయాలి

**–మంథని ఇంచార్జ్ మాయ రమేష్**

**కాటారం, జూలై 8, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో కాల్వ రాజశేఖర్ ఆధ్వర్యంలో జనసేన ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయ రమేష్ హాజరయ్యారు. మండలాలలోని గ్రామాలలో బూత్ స్థాయిలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల దృష్టికి తీసువెళ్లి జనసేన పార్టీని బలోపేతం చేసి పిలుపునివ్వాలని అన్నారు.

# అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్‌దే

**ప్రస్తుత తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ రావాలి**

**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం**

**రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, ప్రభాతవార్త

డబుల్ బెడ్రూం ఇండ్లు, వితంతు, ఆసరా పింఛన్‌లు, 104, ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న ప్రతీ పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయనన్ని అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ఆర్ చేశారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా ఖమ్మంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమమైన ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, వైఎస్ఆర్ నిలుస్తారన్నారు. వైఎస్ఆర్ మృతిచెంది ఏండ్లు గడుస్తున్నా నేటికీ స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణకు రాజన్న పాలన తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎండీ ముస్తఫా, మియాభాయ్, ఇమామ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్‌పై పొంగులేటి ఈవెనింగ్ వాక్



శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో బిజీబిజీగా గడిపిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి నగరంలో లకారం ట్యాంక్ బండ్‌పై ఈవెనింగ్ వాక్ చేశారు. సుమారు గంట సేపు లకారంలో సేద తీరిన పొంగులేటి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ట్యాంక్ బండ్‌కు వచ్చిన పలువురు యోగక్షేమాలను తెలుసుకుని చిన్నారులతో ముచ్చటించారు.

## జననేతకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య



భద్రాచలం ప్రభాతవార్త:

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా అభిమాన నేత డాక్టర్ వైఎస్ రాజశేకర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్ సెంటర్ నందు గల రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా నేను ఉండేవాడినని, ఆయన అనునిత్యం ప్రజలకు మంచి చేయడం గురించే ఆలోచించే వారని, అకుంఠిత దీక్షలో రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన వ్యక్తి, ఉక్కుమనిషి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి వీర విధేయుడగా ఉండేవారని, రాజశేఖర్‌రెడ్డి నాతో ఎప్పుడూ ఒక మాట చెప్తూ ఉండేవారు రాజీవ్ గాంధీ, సోనియా గాందీ తనయుడు రాహుల్ గాంధీని ప్రదానిగా చూడటం ఆయన కోరిక అని చెప్పేవారన్నారు. మేము రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరు సాయిబాబా, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేళ్ళ సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంత, రాసమల్ల రాము, అనెం వెంకటేశ్వరరెడ్డి, మాగాపూ రాజు, నిట్ట రాజు, కొత్త నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాలను సందర్శించిన ఉస్మానియా యూనివర్సిటీ బృందం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం పర్ణశాలను ఉస్మానియా యూనివర్సిటీ హైద్రాబాద్ బృందం శనివారం సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారికి పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఆదర్శ్‌గ్రామీణ యోజన సర్వేలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా సర్వేను పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ బృందం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాల ప్రాముఖ్యతను విశిష్టతను స్థానిక అంగన్‌వాడీ టీచర్ ముక్కెర భారతి, ఆలయ సిబ్బంది వారికి వివరించారు.






## మెడీ సభకు వెళ్లిన బిజేపి నాయకులు

కాటారం, జూలై 8, ప్రభాతవార్త

నరేంద్ర మోడీ విజయ సంకల్ప సభకు కాటారం మండల బిజేపి నాయకులు తరలి వెళ్లినట్లు మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం నుండి పలు వాహనాలలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు వరంగల్ సభకు తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంల అంకయ్య, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, బీసుల ఎర్రయ్య, బొంతల రవీందర్, బూత్ అధ్యక్షులు ఆలేం లక్ష్మీనారాయణ, బొగ్గుల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు తరతి వెళ్లారు.

## పోడు రైతులను దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

కాటారం, జూలై 8, ప్రభాతవార్త



పోడు సేద్యం చేసుకుంటున్న రైతులకు 11లక్షల ఎకరాలకు పట్టాలిస్తామని గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబీకలలో ప్రకటించిన కేసిఆర్ ఇప్పుడు కేవలం నాలుగున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి పోడు రైతులని దగా చేశాడని ఎన్నికల తాయిలాలలో భాగంగా కొద్దిమంది పోడు రైతులకు తూతూ మంత్రంగా పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులను వారి భూముల నుండి వెళ్లగొట్టడానికి కేసిఆన్ ప్రభుత్వ కుట్ర చేస్తుందని ఆరోపించారు. తక్షణమే రుణమాఫీని మొత్తం ఏకకాలంలో అమలు చేసి రైతంగానికి అవసరమైన పంట రుణాలను బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే ఇప్పించాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు, బుర్రి కుమార స్వామి, శంకర్‌లు డిమాండ్ చేశారు.

## మోడీ సంకల్ప సభకు తరలి వెళ్లిన బిజేపి కార్యకర్తలు

చిట్యాల, జూలై 8, ప్రభాతవార్త



ప్రధాని మోడీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన విజయ సంకల్పన సభకు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సంకల్ప సభకు వెళ్లే వాహన శ్రేణిని మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు రావడం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం తెలంగాణ ప్రజల సుకృతమని అన్నారు. ఇది ఒక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. కార్యక్రమంలో నాయకులు రఘు, రాజేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, సురేష్, సదానందం, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



పర్వతగిరి, జులై 8, ప్రభాతవార్త

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి హృదయాలలో కొలువై ఉన్న నాయకుడు డా.వైయస్ ఆర్ అని రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అంటే కారణం వైయస్ఆర్ అని ఆనాడు రాష్ట్రంలో ఉన్న పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు, పోడు భూములకు పట్టాలు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ 104, 108 అందించిన ఘనత వైయస్ఆర్ అని, ఆనాడు రాష్ట్రంలో ఉన్న పేదలందరిని స్వయంగా కలిసి కష్టాలు విని తీర్చిన నాయకుడు వైయస్ఆర్ అని కానీ ఈ రోజు రాష్ట్రంలో ఈ పరిస్థితి లేదు అని ఖచ్చితంగా రాభోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో వైయస్ఆర్‌గారి అడుగు జాడల్లో నడిపి కాంగ్రెస్ పార్టీని గెలుపించి ఇందిరమ్మ రాజ్యం స్థాపించి, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ గారికి బహుమానంగా ఇద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపిటిసి బోట్ల వమేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, పర్వగిరి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల అయిలయ్య, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఎర్రబోయిన సాంబరాజుయాదవ్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు పోకల శంకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మూదు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేయూకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్

ఎడ్యుకేషన్ కేయూ, జులై 8 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ వచ్చింది. గతంలో కాకతీయ యూనివర్శిటీ కి న్యాక్ ఏ గ్రేడ్ ఉండేది. యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కృషి ఫలితంగా ఇది వచ్చిందని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

**-కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీల్లో నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం.ఎల్) దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. గ్రామపంచాయతీలో సుమారు రూ.4.7లక్షల నగదు దుర్వినియోగం అయ్యిందని వివిధ వేలంపాటలు ద్వారా వచ్చిన సొమ్ము పంచాయతీ ఖాతాలో డిపాజిట్ చేయకుండా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్ప శ్రీను, మిడియం ముద్దిరాజు, బాబురావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**-నిధులు దుర్వినియోగం అవ్వలేదు**

**-పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి**

పర్ణశాల గ్రామపంచాయతీలలో నిధులు దుర్వినియోగమయ్యాయన్న ఆరోపణలలో ఎటువంటి వాస్తవం లేదని, పర్ణశాల గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ మౌఖిక ఆదేశాల మేరకు నిధులను పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టినట్లు పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె వరప్రసాదరెడ్డి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. నిదులు దుర్వినియోగం ఆరోపణలను ఆయన ఖండించారు.

# వైఎస్ఆర్ సేవలు ఎనలేనివి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి**



పరకాల, జులై 8, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా శనివారం వైఎస్ఆర్ 72వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కేక్ కట్ చేసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేటికి ప్రజల్లో గుర్తుండిపోతాయని అన్నారు. రుణమాఫీ, ఉచిత వైద్యం, పోడు భూములకు పట్టాలు, ఫీజు రియంబర్స్మెంట్ రైతుల రుణాలు మాఫీ, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వంటి పలు పతకాల ద్వారా వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సాగునీటి ప్రాజెక్టులని టీఆర్ఎస్ ప్రభుత్వం రిడిజైన్ చేసి తమ ప్రాజెక్టులుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ఆర్ రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీ కలిగించి రుణగ్రస్తులైన రైతాంగానికి ముక్తి కలగించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేటికి వైఎస్ఆర్ నిరుపేద వర్గాల ప్రజలు, రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసిన వైఎస్ఆర్ ప్రతి ఒక్కరికి ఆదర్శనీయుడుగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపిపి ఒంటురు, రామ్మూర్తి, మాజీ ఉపసర్పంచ్ మంద రాంచందర్, మాజీ సర్పంచ్ అల్లం రామనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి బిక్షపతి, గూడెల్లి సదన్ కుమార్, ఏకు రవికుమార్, మంద నాగరాజు, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రవణ్‌కుమార్, తిక్కపాల్, పుట్ట రాజు, మామునూరు రాజు, బాసాని సుమన్, కొత్తపెల్లి, రవి, దేవ్ పరమేశ్వర్, సిరబోయిన కృష్ణబొచ్చు రాకేష్, దొమ్మటి శ్రీనివాస్, లక్కం వసంత, శంకర్, మాచలబోయిన అజయ్, దొగ్గల బాబు, బాషిక శ్రీనివాస్, కేతపాక రాజయ్య, ఉడుత అరుణ్, గడ్డం శివ, కుమార్, కనకం, రమేష్, వీర్ల రాజు, దొగ్గల కుమార్, ఉడుత సంపత్, చెరుకు సంజీవయ్య, సామర్ల సునీల్, ఎండి. సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ కు ఏ గ్రేడ్ రావడంపట్ల అధ్యాపకులు, విద్యార్థుల సంబరాలు



ఎడ్యుకేషన్ కేయూ, జులై 8 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీకి ఏప్లస్ గ్రేడ్ రావడం కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాసరావు, అలాగే దీనికి కృషిచేసిన అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది అందరికి అభినందనలు తెలియచేసుకుంటు శనివారం కేయూ మొదటి గేటు వద్ద స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ఫణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం సంచాలకులుగా డాక్టర్ రాజ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



ఎడ్యుకేషన్ కేయూ, జులై 8 ప్రభాతవార్త :

కేయూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్ర సంచాలకులుగా హిస్టరీ టూరిజం మేనేజ్మెంట్ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్ ప్రస్తుత సంచాలకులు గణిత శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్పి.రాజ్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్‌ను అభినందించారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

**ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 08 ః

ముస్లీం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించే కబరాస్తాన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం మైనార్టీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీని రూ.25 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, ముస్లీం మైనార్టీ పెద్దలు యూనస్ షరీఫ్, ముస్తాఫా, ఇస్మాయిల్, జావీద్‌పాషా, బాబ్ జానీ, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు





**నర్సంపేట,జులై 8, ప్రభాతవార్త**

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏఐసిసి సభ్యులు, మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి ముఖ్య అతిథి నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు.పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు స్వీట్లు పంచుకొని వైయస్సార్‌ను స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిమాట్లాడుతూ వైయస్సార్ సేవలను కొనియాడడం జరిగినది. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించిన ఘనుడు వైయస్సార్ అని,తెలంగాణ ప్రజలకే కాకుండా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిరకాలం గుర్తుండే రీతిలో పరిపాలన సాగించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్ అని, అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముల్కల వినోద సాంబయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సారంగం గౌడ్, పంబి వంశీ, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎడ్లప్రతాపరెడ్డి, నరేందర్, మెరుగు సాంబయ్య, నాడెం నగేష్, డిష్ బాబా, నర్సింహారెడ్డి, రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, గోపు మహేందర్ రెడ్డి, సాయికిరణ్ పటేల్,సాయి శ్రవందాస్, దేవేందర్ రాజ్, సందీప్ పటేల్,బాలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్నార న్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, కొమ్మ లక్ష్మయ్య, నరిగె ప్రవీణ్, యార ఆదిరెడ్డి, గొట్టికొప్పుల రమేష్, నరేష్, యాకాంబ్రం, నవీన్ పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మాట తప్పని మడిమ తిప్పని మహానాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రైతన్నల కష్టాలను తెలుసుకొని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన మహోన్నత వ్యక్తి రాజశేఖరుడని అని కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వానికి నిదర్శనమని చాచిచెప్పారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, నాయకులు బావ్‌సింగ్, సుధాకర్, కొమురయ్య, మొగిళి, బేతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, చిట్టె లింగయ్య, పోలెపెల్లి బిక్షపతి, చెప్ప వెంకన్న, జోరు వీరయ్య, కూస సుదర్శన్, హంస భద్రయ్య, హంస వీరేంద్రనాద్, పుల్లారెడ్డి, మాచర్లబాబు, కుండెరవి, భద్రు, శ్రీను పాల్గొన్నారు.




## ప్రధాని మంత్రి భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు



**నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త**

వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో శనివారం నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా గౌరవనీయులు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను వివిధ అభివృద్ధి పనులకు 6100 కోట్ల పనుల శంకుస్థాపనకు విజయవంతం చేయుటకు నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ ఆధ్వర్యంలో వివిధ బూతుల నుండి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు పాల్గొని బయలు దేరారు.ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా అధికార ప్రతినిధి చిలువేరు రజిని భారతి, పట్టణ ప్రదాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్పచర్ల రామాంజనేయులు, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రమేష్, పాండ్యా శక్తి కేంద్ర ఇన్చార్జ్ కందికొండ శీను, చింతం విజయ రాణి, కందగట్ల రాగరాజు, తాటికాంటి రవి, కోమండ్ల సప్తగిరి, నర్సంపేట ఫుల్ టైమర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**-తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు**



**నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్ నాయకుల అరెస్టులు,ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని తీవ్రంగా కాంగ్రెస్ నాయకులు ఖండించారు. నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి రెండు రోజులుగా పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.నర్సంపేట పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉందని,9 ఏళ్లుగా ప్రధాని రాక కోసం ఎదురుచూస్తున్న వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలకు ఈ పర్యటన ఎంతో మేలు చేస్తుందని ఆశించిన ప్రజానికానికి నిరుత్సాహపరుస్తూ,భయభ్రాంతులకు గురి చేస్తూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని పోలీసులను పురమాయించి అక్రమ అరెస్టులతో పర్యటన విజయవంతమైందని బిజెపి వారు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.శుక్రవారం నాటి నుండే అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, కౌన్సిలర్ ముల్కల వినోద సాంబయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సారంగం గౌడ్, పంబి వంశీ, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల ప్రతాపరెడ్డి, నరేందర్, మెరుగు సాంబయ్య, నాడెం నగేష్, డిష్ బాబా, నర్సింహారెడ్డి, రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, గోపు మహేందర్ రెడ్డి, సాయికిరణ్ పటేల్,సాయి శ్రవందాస్, దేవేందర్ రాజ్, సందీప్ పటేల్, బాలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కార్మికుల సమ్మెకు పార్టీ ప్రజా సంఘాల మద్దతు




**నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త**

నర్సంపేటలో ఎంపీడీవో ఆఫీస్ ఎదుటగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు మద్దతుగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ, ఐఎఫ్‌టియు, ఏఐకేఎంఎస్, పివైఎల్, పిడిఎస్యు ఆధ్వర్యంలో ఎలకంటి రాజేందర్, గుర్రం అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 50,000 మంది గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారు.వీరులో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు,ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్ తదితర కేటగిరీలలో నర్సరీలు వైకుంఠధామం పార్కులు ఆఫీసు నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారు.గత 20-30 సంవత్సరాలుగా పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్ పని భద్రత కనీస వేతనాలు పిఎఫ్,ఈఎస్ఐ,ప్రమాద భీమా లాంటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు అని వారు అన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని పిఆర్‌సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సబ్బందికి రూపాయలు 19,000లు చెల్లించాలని ఆలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారిగా పంచాయతీ సిబ్బందికి రూపాయలు 19,500 చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిలకు ప్రమోషన్ ఇవ్వాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాలకు మద్దతుగా డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టిచు డివిజన్ కార్యదర్శి కుమార్. పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సుమన్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిని సన్మానించిన సమన్వయ సమతి సభ్యులు



**నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త**

సమన్వయ సమితి కార్యవర్గం సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వనివారం శాలువాకప్పి మిఠాయిలతో సన్మానం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెరుక కరుణ మాట్లాడుతూ 1984 సంవత్సరంలో సమన్వయ సమితి కార్యవర్గం 16 సంఘాలు ఒక్కొ సంఘం 300 మంది సభ్యులతో కూడి 4800 మంది సభ్యులు మహిళలకు అనేక రకాల కష్టనష్టాలకు ఆర్థికపరంగా సమస్యలను పరిష్కారిస్తూ మహిళా అభివృద్ధి జీవిత చైత్యాన్ని పరిగణిస్తూ తల్లి ఒడి లాంటి కార్యలయం ద్వారకపేట రోడ్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన మూడు గంటల స్థలం ఉచితంగా ఏర్పాటు కల్పిస్తూ 20లక్షల ఖర్తుఓ భవన నిర్మాణంలో ముందడుగు వేస్తూ మాట ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి శాలువ పూల బొకే మిఠాయిలతో ఘనంగా సన్మానం చేస్తూ ఆనందం వ్యక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో గొర్రె రాద, పెరుక కరుణ, నాయిని సునిత, వాసం కరుణ, ఎస్కే కాజాబి, వజినపల్లి శారధ, పద్మ, మాధవి పాల్గొన్నారు.

## పంచాయీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలి

**దుగ్గొండి, జులై 8, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని జెఏసి మండల అధ్యక్షులు గాదెం రాజాలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మె శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయీ కార్మికులు చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ముస్కు రాజు, ప్రధాన కార్యదర్శి పొన్నం రాజు, గౌరవ అధ్యక్షులు బ్రహ్మాచారి, కృష్ణమూర్తి, పుట్టపాక రాజేందర్, బిక్షపతి, సాంబయ్య, బాబురావు, చాపర్తి నర్సయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విపక్షనేతల ముందస్తు అరెస్టు

**వెంకటాపురం(నూగూరు), జూలై 08, ప్రభాత వార్త:**
వరంగల్‌లో ప్రధానమంత్రి నరేందర్‌మోడి పర్యటన నేపద్యంలో ఎటువంటి చదురు మదురు సంఘటనలు చోటుచేసుకోవద్దు అనే ఉద్దేశ్యంతో మండలంలో ఉన్న విపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈసందర్భంగా అరెస్టు అయిన సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిడెం మోహన్‌రావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవెర్చడంలో విఫలం అయిన



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే నాయకులను, ప్రజాసంఘాలను అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం పిరికిపందచర్య అని ప్రజల అంక్షాలు అనుగుణంగా పనిచేయకపోగా ఇచ్చిన హామిలు గాలికి వదిలి తమ పర్యటనలకోసం నాయకులను పోలీసులతో అడ్డుకుంటుంది అన్నారు తెలంగాణకు మోడి మొండి చేయి చూపారు అని యువతకి ఉద్యోగాలు, రైతులకి గిట్టుబాటు ధర, ప్రతి కుటుంబానికి ఖాతాల్లో పదిహేనులక్షల హామిలు నెరవెర్చి ఇక్కడ పర్యటనలు చేయాలని లేదంటే ప్రజలే వచ్చే ఏన్నికల్లో తగిన బుద్ది చెబుతారు అన్నారు. వీరితోపాటు సిపియం నాయకులు గ్యానం వాసు, కట్ల నర్సింహాచారి, చిట్టెం ఆదినారయణ. ఎమ్మర్పీఎస్ నరేందర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ములుగు వార్త

## నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**ఏటూర్‌నాగారం, జూలై 8, ప్రభాతవార్త:**
కేంద్రీయ గిరిజ విశ్వ విద్యాలయం ములుగులో ఏర్పాటు చేయాలంటూ ములుగుజిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రొఫెసర్ అజ్మీర సీతారామ్ నాయక్ చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షకు ఏటూర్‌నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి, సర్దార్ పాషా, అల్లి శ్రీనివాస్, మాధరి రామయ్య, లొటపిటల రాజేష్, అల్లంల చంటి యాదవ్, వావిలాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
శనివారం ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ విభజన సమయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం పొందుపరిచిన చట్టాలను ములుగు జిల్లా కేంద్రంగా గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయకపోవడానికి నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ సాధనలో భాగంగా మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ ఆజ్మీర సీతారాం నాయక్ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు గడదాసు సునీల్‌కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు ఎండి. వలియోబి సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సయ్యద్ సర్దార్ పాషా, ఆల్లి శ్రీనివాస్, మాదరి రామయ్య, లొటపెటల రాజేష్, అల్లంల చంటి యాదవ్, వావిలాల రాంబాబు, అటిక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

**-గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క జద్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడునని, కావున గోవిందరావుపేట మండలంలోని జిల్లా నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షలు, మండల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, గ్రామకమిటీలు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, సీతక్క అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరుతున్నానని అన్నారు.

## విజయ సంకల్ప సభలో మండల బీజేపీ నాయకులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వరంగల్ వస్తున్న సందర్భంగా శనివారం మండలంలోని బీజేపీ శ్రేణులు పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కొత్త సుధాకర్‌రెడ్డి, మెరుగు సత్యనారాయణ, మద్దినేని శ్రీనివాస్, బర్ల సంజీవరెడ్డి, సాబాది చంద్రారెడ్డి, బద్దం జనార్ధన్, కర్ణ, కార్యకర్తలు, భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

## విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు మృతి



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
మండలంలోని రామన్న గూడెం, కోయగూడ, ఎల్లాపూర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి ప్రొటెక్షన్ వాల్ కాంట్రాక్టు పనులు చెయ్యడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పుగోదావరి జిల్లా, నిడవదోలు గ్రామానికి చెందిన షేక్ భాష(60) శనివారం ఉదయం 7 గంటల సమయంలో సెల్ చార్జింగ్ పెడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. అతనికి భార్య, ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల ఇన్చార్జి గజ్జల ప్రసాద్**



**తాడ్వాయి ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా శనివారం తాడ్వాయి మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మండల ఇన్చార్జి గజ్జెల ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మండల ఇన్చార్జి, జిల్లా సీనియర్ నాయకులు గజ్జెల ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నో ఎండ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వారికి మద్దతుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి గజ్జల నరేందర్, జిపి కార్మికుల సంఘం నాయకులు గజ్జల జలంధర్, దగభట్ల నారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసాగుతున్న పంచాయతీకార్మీకుల సమ్మె



**వెంకటాపురం(నూగూరు), జూలై 08, ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలో చేస్తున్న కార్మికుల సమ్మె మూడోరోజుకి చేరుకుంది. మండల పరిధిలో ఉన్నా అన్ని పంచాయతీకార్మికులు దీక్ష శిబిరానికి చేరుకోని నిరవధిక దీక్షను కోనసాగించిరు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది వేతనాలు పెంపుదల చేయలని కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయకార్యదర్శులుగా నియమించి సిబ్బందిని పర్మినెంట్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు ఈకార్యక్రమంలో గుండమల్ల ముధుబాబు, ఎక్కెల ప్రవీణ్, తాటి నరేష్, మడకం విజయ్, అనుముల సర్వేష్, బందా సందీఫ్ తదితరులు పాల్గోన్నారు.

# మురిపిస్తున్న ముత్యంధార జలపాతం

**వెంకటాపురం(నూగూరు), జూలై 08, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో ఉన్నా ముత్యంధార జలపాతంకి జలకళ సంతరించుకుంది ఇటివల కురుస్తున్న తోలకరి వర్షాలతో కోత్త నీరు చేరడంతో ఎత్తునైన కోండనడుమ నుండి కిందికి దుంకుతూ పాలధార వలె పడే ఈ జాలపాతం, పచ్చని అడవి ప్రకృతి అందాలు ప్రకృతి ప్రేముకులని కట్టిపడెస్తుంది. జలపాతంకి జలకళ సంతరించడంతో యువత ఆ ఆందాల జలధారను చూసేందుకు కోంచెం వ్యవప్రయాసలతో కూడినది అయిన అక్కడికి చెరుకోని ప్రకృతి అందాలను అస్వాదిస్తున్నారు .ఇది దట్టమైన అటవీప్రాంతంలో ఉండడం అక్కడికి పర్యటకులు చేరుకోవడం కష్టంగా ఉంటుంది అని దీనిని భవిష్యత్‌లో అభివృద్ది చేస్తే ములుగు జిల్లాలో మరో పర్యాటకప్రాతం గా అభివృద్ది చెందె అవకాశం ఉందని అభిప్రాయ పడుతున్నారు.



# ఘనంగా శ్రీనాథకవి సార్వభౌముడు భోగిమంటల సంక్రాంతిపుస్తకాల ఆవిష్కరణ



**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** మండలంలోని బమ్మెర గ్రామంలో సహజకవి పోతన మందిరంలో శ్రీవాల్మీకి సోమన పోతన వేమన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పుస్తక సంపాదకులు సిద్దిపేట వాస్తవ్యులు వేముల శ్రీవేమన శ్రీ చరణ్‌సాయి దాస్ సంకలనం చేసిన శ్రీనాథ కవిసార్వభౌముడు భోగిమంటలు పుస్తకాలను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డా.రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ సెనెట్ సభ్యుడు డా.లింగంపల్లి రామచంద్ర పుస్తక సమీక్షకులుగా పద్మశ్రీ వరికోలు లక్ష్మయ్య డా.వేముల సదానందం హాజరయ్యారు. డాక్టర్ లింగంపల్లి రామచంద్ర మాట్లాడుతూ తెలుగు సంస్కృతాది, బహుభాషా వైదుష్యం కల మహాకవి షట్ శాస్త్ర పారంగతుడు శ్రీనాథుడు అని కొనియాడారు. శ్రీనాథునికి బొమ్మెర పోతనతో గల బాంధవ్యం, అతని గొప్పతనం అతని ఉత్థాన పతనాల గురించి కవులు కవిత రూపంలో పుస్తకంలో పొందుపరిచారు. గతంలో ఎన్నో వ్యయ ప్రయాసలుకు ఓర్చి పోతన, సోమన, వాల్మీకి మీద పుస్తకాలు రచించిన శ్రీచరణ్‌సాయి దాస్‌ను అభినందించారు. అలాగే కవిసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జలగం నాగభూషణం, వి.యాకాంతరావు, వైస్ ఎంపీపీ ధార శారద శంకరయ్య, రాపాక విజయ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సోమ అశోక్, వేణుగోపాల్, గజ్జి సంతోష్, బుజేందర్, సోమసత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు హరీష్ మాట్లాడారు. కార్యక్రమంలో గాదెపాక భాస్కర్, లావుడ్యా భాస్కర్, బమ్మెర గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం, ఏలెంద్ర భిక్షపతి, శ్రీను, మహేష్, బైరుభార్గవ్, యాకయ్య, బత్తిని అశోక్, కడుదూరి ప్రభాకర్, గణేష్, అశోక్, శ్రీకాంత్, రవి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

**– కొడకండ్లలో..**

మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోశనివారం మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ధరావత్ రాజేష్‌నాయక్, మసురం రవీందర్, మురాశెట్టి అంజయ్య, వల్లబోజు రమేష్, ధర్మారపు భిక్షపతి, వీరదాను శ్రీనివాస్, దూదిమెట్ల యాకేష్‌యాదవ్, అందె శ్రీవర్ధ, జంపాల శ్రీనివాస్, రంగయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# మాజీసర్పంచ్ అంగడి కలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్



**చిల్పూర్, జూలై 8 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో మాజీ సర్పంచ్ అంగడి కలమ్మ మృతిచెందగా ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. జనగామ జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ యాదగిరి, పార్టీ నాయకులు ఇల్లందుల సుదర్శన్, బత్తుల సూర్యనారాయణ, రంగురవి, ఎడ్ల శ్రీను, రాజేష్, క్రాంతి, మల్లయ్య, అసద్, ఇతర నాయకులు, పార్టీశ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కడియం జన్మదిన వేడుకలు



**చిల్పూర్, జూలై 8 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో వరలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు కేక్ కట్‌చేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, ఏదునూరి రవీందర్, లొడం రజిత, రూప్ల నాయక్, స్వప్న, ఎంపీటీసీ మరుపల్లి లలితాదేవి, యువసేన నాయకులు, మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్, శ్రీధర్, రాజు, సాంబరాజు, ఎడవెల్లి విజయన, పార్టీనాయకులు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాం పంటతో అధిక దిగుబడులు



**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** ఆయిల్‌ఫామ్ పంటతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చునని ఏడీ పరుశరాం అన్నారు. శనివారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఆయిల్‌ఫామ్ పంట క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా నీటిసదుపాయం కలిగిన ప్రతీ రైతుకూడా ఆయిల్ పంప్ పంట సాగుకు మొగ్గు చూపాలని ఈ పంట వలన అధిక దిగుబడులు పొందవచ్చునని రైతులకు సూచించారు. ఈ పంట సాగుకు ప్రోత్సాహం కింద ప్రభుత్వం నుంచి మొక్కలకు, డ్రిప్ సదుపాయానికి రాయితీలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు విరివిగా ముందుకు వచ్చి ఆయిల్‌ఫామ్ పంట సాగు విస్తరణకు ప్రోత్సహించాలని కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు కృషి



**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఈరవెన్ను, విస్నూరు గ్రామాల్లో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందచేసేందుకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసమే ఈ కుట్టు మిషన్ల శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్‌లు ముస్కు నిర్మల, చంద్రబాబు, యాకయ్య, ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, యాదగిరి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, కార్యదర్శి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడియం జన్మదిన వేడుకలు



**రఘునాథపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను రఘునాథ పల్లి మండలంలోని అన్ని గ్రామాలతోపాటు మండల కేంద్రంలో శనివారం పెద్దఎత్తున నిర్వహించారు. ముందుగా రఘునాథపల్లి మండలకేంద్రంలో బస్టాండ్ నుంచి ఖిలాషాపురం రోడ్డులోని ఏఎస్ఆర్ గార్డెన్ వరకు పెద్దఎత్తున డీజే పాటలతో ర్యాలీగా వెళ్లారు. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కడియం అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మారజోడు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేసి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించారని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గొరిగె రవి, మాజీ వైస్ ఎంపీపీ మల్లాపురం లక్ష్మయ్యగౌడ్, నాయకులు గవ్వాని నాగేశ్వర్‌రావు, గద్దమీది కిరణ్‌గౌడ్, చెంచు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దగోని ఉప్పలయ్య, లోనె శ్రావణ్, భూక్య హుస్సేన్, గట్టేశం, బొంగు అయిలయ్య, ప్రకాష్, పెద్దగోని రాజు, యాకయ్య, మోహన్, రాంబాబు పాల్గొన్నారు.

# ఇర్రి రమణారెడ్డికి మాతృవియోగం

**బచ్చన్నపేట, జూలై 8 ప్రభాతవార్త :** జనగామ జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డికి శనివారం మాతృవియోగం జరిగింది. ఆయన స్వగ్రామమైన బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లిలో ఆయన తల్లి ఇర్రి రాములమ్మ(86) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఆమె మృతిపట్ల గ్రామస్తులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు కోఆప్షన్ సభ్యులు రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు బీఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు కార్యకర్తలు ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటించారు. కాగా, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, భవాని, శశిధర్‌రెడ్డి, మల్లేశం, సునీతరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు చేయడం తగదు

**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 1200మంది అమరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో విభజన చట్టంలో అమలుపరిచిన హామీలను ప్రవేశపెట్టాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పనులను పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్ట్ చేసిన వారిలో ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, లావుడ్యాభాస్కర్, నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్‌గౌడ్, మండల నాయకులు బైరు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభకు తరలిన భాజపా శ్రేణులు

**పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే నరేంద్రమోడీ బహిరంగసభకు పాలకుర్తి నుంచి బీజేపీ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ ర్యాలీకి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భాజపా, నరేంద్రమోడీ పట్ల ప్రజలు సానుకూలతతో ఉన్నారని రానున్న ఎన్నికలలో భాజపా అధికారం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రమారావు దుంపల సంపత్, సోమేశ్, మహేందర్, రాజు, తేజ పాల్గొన్నారు.

# వరంగల్ క్రిస్టియన్ సొసైటి ప్రారంభోత్సవం

**- క్రిస్టియన్ సొసైటీకి అండగా ఉంటా**

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్లు అందరూ యూనిటిగా ఏర్పాటు చేసిన వరంగల్ క్రిస్టియన్ సొసైటి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంపి పసునూరి దయాకర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ రాజేశ్వరారవు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో ఈ ప్రారంభోత్సవాన్ని ఏర్పాటు చేసి ఈ క్రిస్టియన్ సొసైటి చైర్మన్ సరిగొమ్ముల దీన్ దయాల్, అధ్యక్షులుగా అరుణ్‌జేమ్స్, ఎక్రటరీ సాల్మన్‌రాజ్, వైస్ చైర్మన్ ఎమ్మెస్ రాజు, యూత్ అధ్యక్షులుగా వస్కుల వినయ్, ట్రెజరర్ గాబ్రియల్, అడ్వైజర్ సాంసన్, వైస్ ప్రెసిడెంట్ కొమ్ము రాజు, ఈసీ నెంబర్ సింగారం సురేష్, పాస్టర్ శామ్యూల్, మన్నా చర్చ్ ఫాస్టర్ ఎలిషా ఎర్నిస్ట్, ఫాస్టర్ ఎర్ర రవిపాల్, ఫాస్టర్ బాబ్జి కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా




ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ చాలా మంది తమ జీవితాలు బాగుండాలి అని రాజకీయాలు చేస్తుంటారని మనిషి జీవితం బాగుంటేనే వారి చుట్టు ఉన్న వాళ్లు బాగుంటారు అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. హిందువులు, ముస్లిం, క్రిస్టియన్ల పండుగలకు బట్టల పంపిణి చేస్తున్న గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అంతేకాకుండా బిఆర్‌నగర్, ఎస్ఎన్‌నగర్‌లో చర్చిలు, నేనే దగ్గరుండి కట్టించడం జరిగిందని సిబిఐ చర్చ్ రోడ్డు వెడల్పులో నష్టం జరుగుతుంటే దగ్గరుండి ఆ సమస్య పరిష్కారం చేశాను. మన్నాచర్చ్ పాస్టర్ రవికుమార్ మనమధ్య లేకపోవడం చాలా బాదాకరమని బీ బలం బలగంతో నాకు కొండంతా ధైర్యంగా ముందుకు సాగుతూ మీ మీద ఉండి మీకు అన్ని విదాల సహాయసహకారాలు అందిస్తానని అలాగే చిన్న పెద్ద తేడా లేదు ఏ చర్చ్ అయిన ఏ అవసరం ఉన్న కమిటీ ద్వారా నన్ను కలవండి రెండు మూడు విడతల్లో మీ అవసరాలను తీర్చే పూర్తి చేసే జిమ్మెదారి నాదే అని ముఖ్యంగా సమాదులు తోట, కమ్యూనిటీ హాలు, ఏర్పాటుకు కృషి చేస్తానని మాట ఇస్తున్న అతి త్వరలో మీకు మాట ఇచ్చిన పనులన్నీ ప్రారంభించి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే దళితబంధు అనే మహత్తర కార్యక్రమం కేసిఆర్ మొదలు పెట్టారని కచ్చితంగా వరంగల్ తూర్పులో 13వేల కుటుంబాలకు దళితబంధు ఇస్తాం ఆ జిమ్మెదారి సీఎం కేసిఆర్ స్థానిక ఎమ్మెల్యేగా నాదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, జన్ను అనిల్, మాజీ కార్పొరేటర్ బిక్షపతి, బోడ డిన్న, నియోజకవర్గ పాస్టర్లు తదితరులు హాజరయ్యారు.




## ప్రధాని మోడికి స్వాగతం పలికిన గంట రవికుమార్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



భారతప్రధానమంత్రి నరేంద్రమోడి ఓరుగల్లు పర్యటనలో భాగంగా శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేశారు. మొదట హాకీంపేట నుంచి వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు హెలిప్యాడ్ ద్వారా చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వరంగల్ తూర్పు నేత గంట రవికుమార్ ఘన స్వాగతం పలికారు. నిర్ణీత సంఖ్యలోనే నేతలను అనుమతించగా వారిలో వరంగల్ తూర్పు నాయకులు గంట రవికుమార్, మామునూరు ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు

**హాసన్‌పర్తి జూలై 8 ప్రభాతవార్త:**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి మాజీ జెడ్పిటిసి ఎల్ఐసి వెంకన్న, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోర్రె కిరణ్ కుమార్, 66వ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ జున్న రవీందర్, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, హాసన్‌పర్తి మాజీ సర్పంచ్ పుల్ల రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడల ప్రకాష్, కోడల మురళి, మేకల సతీష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మామునూర్ ఎయిర్ పోర్ట్‌లో కాలు మోపిన ప్రధాని మోడీ



**మామునూర్, జూలై 8 ప్రభాతవార్త:**

బిజెపి విజయ సంకల్ప సభలో భాగంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ నుండి ప్రయాణమై మామునూర్ పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం 10:25 నిమిషాలకు చేరుకున్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి.ప్రావీణ్యలు ప్రధాని మోడీని మామునూర్ ఎయిర్ పోర్ట్‌లో మర్యాద పూర్వకంగా స్వాగతించారు. మామునూరు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీని చూడడానికి జనం మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. పోలీస్ బారి బందోబస్తీ 144 సెక్షన్ అమలు కారణంతో మోడీని చూడడానికి నోచుకోలేక పోయారు. అనంతరం భారీ కాన్వాయ్ నడుమ భద్రకాళి అమ్మవారి దర్శనానికి బయలుదేరిన మోడీ, తదనంతరం ఆర్ట్స్ కాలేజీ విజయ సంకల్ప సభకు వెజళ్లి తిరిగి 1:30 నిమిషాలకు మామునూర్ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ వెళ్లిపోయారు.

## కడియం శ్రీహరి సేవలను రాష్ట్ర అభివృద్ధికి వాడుకోవాలి

**వేలేరులో ఘనంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు**

**మహా అన్నదాన కార్యక్రమంకు హాజరైన కడియం అభిమానులు**

**వేలేరు జూలై 8 ప్రభాతవార్త:**



మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సేవలను రాష్ట్ర అభివృద్ధికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి వినియో గించుకోవాలని వేలేరు మండల కడియం అభిమానులు కోరారు. శనివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. వేలేరు మండల కేంద్రలో మాండల కేంద్రంలో మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన కడియం జన్మదిన వేడుకల్లో అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, కార్యక్రమాలు చేపట్టారని ప్రస్తుతం శాసనమండలి సభ్యుడిగా కొనసాగుతూ కూడా ఘనపూర్ అభివృద్ధికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మరోసారి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని పోటీ చేస్తే అండగా ఉంటామని, ఎన్నికల్లో గెలిపించు కుంటామని తెలిపారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గాజుల రాంగోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గోదల రాజిరెడ్డి, జోడుముంతల రమేష్, మాలోతు సంపత్, రామ్ చందర్, మాజీ ఎంపీపీ బోజ్జ రవీందర్ యాదవ్,కడియం యువసేన మండల అధ్యక్షుడు సూత్రపు సంపత్, సోషల్ మీడియా అధ్యక్షుడు పిండి అనుదీప్, మారబోయిన రాజు, సందెల మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## సాయి చందుకు ఘన నివాళులు

**భీమదేవరపల్లి జూలై 8 ప్రభాతవార్త:**

ముల్కనూర్‌లో తెలంగాణ గొంతుక అయిన కీర్తిశేషులు సాయి చందు చిత్రపటానికి మండల దళిత సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. శనివారం ముల్కనూర్ చౌరస్తా వద్ద జెడ్పిటిసి వంగ రని ముఖ్య అతిథిగా పాల్గొని సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వత్తి దీపాలతో ఘనంగా నివళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాన్ని కెరటంలా ఎగరవేసిన మహనీయుడని కొనియాడారు. సాయి చందు కుటుంబానికి కేసీఆర్ ఆర్థిక సాయం చేసి సాయిచంద్ భారత్ చైర్మదన్ పనులు ఇచ్చి సాయిచంద్ కుటుంబాన్ని ఆరుకోవడం హర్ష నియమిని అన్నార. ఈ కార్యక్రమంలో కండి రమేష్, మాడుగుల అశోక్, కండ సుధాకర్, కండ చక్రపాణి, అంబాల చప్రాణి, గురు సమ్మయ్య, కొమ్ముల రవి, అంబాల రాజు, మాడుగుల రమేష్, దార్నా శ్రీనివాస్, నవాబ్ పాషా, ధర్మ శ్రీనివాస్, రేణిగుంట బిక్షపతి, కొమ్ముల నగేష్, దళత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ధామెరలో నిరుపయోగంగా ఉన్న భోరు



**ఎల్కతుర్తి జూలై 8 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ధామెర గ్రామంలో గత కన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు ధాహార్థిని అందించిన బోరును ఎవరూ పట్టించుకోక పోవడంతో నిరూపయోగంగా పడి ఉందని గ్రామస్తులు

తెలుపుతున్నారు. రెండు వారాల క్రితం గుర్తు తెలియని వాహనదారుడు బోరును తాకించడంతో విరిగి పోయిందని గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో మూలన పడిందని చెబుతున్నారు. బోరును తాకించిన వాహనదారున్ని ఘటన జరిగిన సమయంలో పట్టుకని గ్రామ అభివృద్ధి సభ్యులు కొందరు దోషి దగ్గర కొంత మేరకు డబ్బులు వసూల్ చేసి స్వంత కర్చులకు వాడుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డబ్బులు వసూల్ చేసి బోరును నిరూపయోగంగా ఉంచిన వ్యక్తులపై కొందరు గ్రాస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మూడవ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె

**కమలాపూర్ జూలై 8 ప్రభాతవార్త:**

కమలాపూర్ మండలంలో శనివారం గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె మూడో రోజుకు చేరింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కారోబార్లు, బిల్ కలెక్టర్లు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్స్, డ్రైవర్లు, అన్నిగ్రామ పంచాయితీలలోని సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు ఈ అయిలయ్య మాట్లాడుతూ గ్రామసంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేమాలని, 11వ పిఆర్సి నిర్ణయించిన నియమము బేసిక్ చేసి 19,000 రూపాయలు వేతనంగా చెల్లించాలి పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్లకు, డ్రైవర్లకు, కరబార్, బిల్ కలెక్టర్లుకు 19,500 వేతనం చెల్లించాలన్నారు. ప్రమాదం జరిగి మరణించే కార్మికుల కుటుంబానికి 10 అక్షల రూపాయల నష్టం పరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దును సవరించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రాటుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సుమారు 110మంది పాల్గొన్నారు. జేఏసీ మండల శాఖ ఉపాధ్యక్షులు జి.రమేష్, ప్రధాన కార్యదర్శివి రాజయ్య, ఎం భాస్కర్, ఎం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**- ఈటలను ఓడించే సత్తా నాకే ఉంది - అందరి భూకబ్జాల బాగోతం బయట పెడతా - కౌశిక్ రెడ్డి అమాయకుడు... ఆయన చుట్టూ దొంగల ముఠా చేరింది - టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

అర్హత లేని చోట....మోటా నాయకులు తనపై పిచ్చికూతలు కూస్తున్నారని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి జమ్మికుంటలోని తన నివాసంలో మీడిమా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జి కౌశిక్ రెడ్డి అమాయకుడని ఆయన చుట్టూ దొంగల ముఠా చేరిందని దాని వల్ల బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గుతుందని పార్టీ అధిష్టానికి లేఖ రాసి ఈనెల 6న మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దామోదర్ రెడ్డి దగ్గర ఉన్నది వాల్లేనని మళ్ళీ ఈటల వద్దకు చేరింది వాళ్ళేనని ఇప్పుడు ఆ దొంగల ముఠా కౌశిక్ రెడ్డి వద్ద చేరి ఆయనను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ కి ప్రభుత్వ విప్ గా ఉన్నత హోదా కల్పించి నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించారని, అతని ప్రవర్తన వల్ల ప్రజలు, పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దీని వల్ల పార్టీ ఆదరణ కోల్పోతుందని చెప్పినట్లు గుర్తు చేశారు. దీనిని అపార్ధం చేసుకుని కొందరు చోట మోట నాయకులు అవాకులు, చేవాకులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని నాయకులు ఇష్టారీతిలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుని నుంచి షోకాజ్ నోటీస్ వచ్చింది వాస్తమేనని దానికి నేను అధిష్టానానికి వివరణ ఇచ్చుకుంటారని తెలిపారు. కానీ తనపై అవాక్కులు చేవాక్కులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి ఎవరు కోవర్టులుగా వ్యవహరిస్తున్నారు, ఎవరు అక్రమాలు, కబ్జాలు చేస్తున్నారు, తన వద్ద పూర్తి చిట్కా ఉందని దానిని బహిర్గతం చేస్తానని హెచ్చరించారు. చిల్లర రాజకీయాలు మానుకుని పార్టీ ప్రతిష్టకు పాటుపాడాలని కోరారు. సిఎం కేసీఆర్ అవకాశం ఇస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈటల రాజేందర్ ను ఓడించే సత్తా నాకే ఉందని టికెట్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.

## జమ్మికుంటలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**- మరపురాని మహానేతకు ఘన నివాళులు అర్పించిన నాయకులు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్థులకు, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమం అంటే మొదట గుర్తుకు వచ్చే వ్యక్తి దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి అని అటువంటి మహానేత ఈరోజు మన మధ్యలేకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజ్ రియంబర్స్ మెంట్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు అండగా ఉన్న నేత వైఎస్సార్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు నేర్చుకోవాలి అంటే మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జు, జిల్లా ఫిషర్ చైర్మన్ పింగిళి రాకేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, నామినేని రాజేశ్వర్ రావు, మండ అశోక్ గౌడ్, ఎండి. సలీం, ఎగ్గని శ్రీనివాస్, ప్రభుదాస్, ఎండి. మున్నా, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ లత కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సైదాపూర్, ప్రభాత వార్త:**

సైదాపూర్ మండలం గొడిశాల గ్రామంలో తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదు కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా అట్టి ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ చింత లత కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నేడు, రేపు కూడా వైద్య పరీక్షలు చేస్తారని, ప్రస్తుతం గొడిశాల గ్రామంలో 400 లేబర్ కార్డ్స్ మాత్రమే ఉన్నాయని ఇంకా చాలా మంది లేబర్ కార్డ్స్ తీసుకుని ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోగలరని చెప్పారు. పేద కార్మికుల కోసం ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తుందని అలాగే కార్మికుల కోసం ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, కళ్యాణ లక్ష్మి అందిస్తుందని, వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేను ప్రస్తుత సర్పంచ్ గా ఉండి గ్రామానికి అనేక సేవలు చేశానని, అలాగే మునుముందు కూడా స్థానికంగా ఉంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా ప్రజలకు అందే విధంగా చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గొడిశాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు, పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీం, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంచారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసిన మహానీయుడు వైఎస్సార్ అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వెన్నంటే ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జన హృదయ నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి



**ముత్తారం, ప్రభాతవార్త.**

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జన హృదయ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. శనివారం కేశనపల్లి గ్రామంలో రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రుణ మాఫీ, పంటలకు మద్ధతు ధర కల్పించారని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత వైఎస్సాఆర్‌దేనని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ సౌకర్యం కల్పించి ఉన్నత విద్యకు కృషి చేశారని గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా వైద్యాన్ని అందించిన మహానీయుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, సోషల్ మీడియా ప్రతినిధి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, బక్కతట్ల కుమార్, చెలుకల జితేందర్, దాసరి చంద్రమౌళి గౌడ్ తదితరులున్నారు.

## పుణ్యక్షేత్రాల దర్శనంలో మోహినికుంట వాసులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని మోహినికుంట గ్రామానికి చెందిన సుమారు ఇరవై కుటుంబాలకు చెందిన వారిని పుణ్యక్షేత్రాల దర్శనానికి తీసుకెళ్లిన సర్పంచ్ కల్వకుంట్ల వనజ, మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు దంపతులు శనివారం నేపాల్‌లోని ముక్తినాథ్ మందిర దర్శనం పూర్తి చేసుకున్నామని, తిరుగు ప్రయాణంలో మరిన్ని దైవక్షేత్రాల దర్శనం చేసుకుంటూ మరో మూడు, నాలుగు రోజుల్లో స్వగ్రామానికి చేరుకుంటామని యాత్రికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి మహాద్భాగ్యం కలిగించిన సర్పంచ్ దంపతులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఏళ్ల వేళలా ఉండాలని కోరుకున్నామని, వారు కూడా మాతో పాటే ఈ యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని పత్రికా ప్రకటనలో తెలిపారు.



# కొనసాగుతున్న జీపీ సిబ్బంది నిరవధిక సమ్మె



**రఘునాథపల్లి, జూలై 8 ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతోపాటు జీవో 60ప్రకారం కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని అలాగే కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్‌చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మిక సంఘం మండల అధక్షుడు ఉమ్మగాని రాజేష్, కొయ్యడ బుచ్చయ్య, బుస్సారి సత్యనారాయణ, భిక్షపతి, రాపోలు రాజ్‌కుమార్, యూసఫ్, ప్రభాకర్, లక్ష్మీ, భారతి, అరుణ, నర్సింహా, సంజీవ, పరమేశ్, వెంకటలక్ష్మీ, మల్లేశం, రవి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..:**
మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మె కొనసాగుతుంది. శనివారం నాటికి సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. మల్టీ పర్పస్ విధానం రద్దు, జీవో 60ప్రకారం వేతనాలు, 51 జీవో రద్దు చేయాలని, ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో చేపట్టిన సమ్మెకు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందని, ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, లలిత, నాగయ్యా, బాబుగౌడ్, శ్రీనివాస్, ఏసోబు, రాజు, సిద్దులు, రమేష్, నర్సమ్మ, దేవయ్యా, యాదగిరి, బుచ్చమ్మ, లచ్చమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త**
మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాదారపు నవీన్ శనివారం అల్సర్ నొప్పితో బాదపడుతూ మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఆ మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేలోని మార్చురి వద్ద పరామర్శించడంతో పాటు భౌతిక కాయం వద్ద శ్రద్దాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు. వీరి వెంట మండల, స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలో అలుముకున్న విశాదచాయలు..**
కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన రాదారపు నవీన్ అల్సర్ నొప్పి బరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విశాద చాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు రాజకీయానికి అతీతంగా నవీన్ మృతిపట్ల కన్నీటి పర్యాంతమయ్యారు. అందరితో కలివిడిగా ఉండేవాడని గుర్తు చేసుకుంటూ ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

## టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులుగా బీమ్



**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**
మండలంలోని పత్తినాయక్‌తండా గ్రామంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులుగా బానోతు బీమ్‌నాయక్ నియమితులైనట్లు మండల పార్టీ అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి తెలిపారు. అలాగే పాపయ్యపేట గ్రామంలో నూతన కమిటీ అధ్యక్షులుగా మొర్రి కొమురయ్యలు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలో అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేశారు. ఓరుగల్లు పట్టణంలో ప్రధాని నరేంద్రమోడి పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తరళించారు. అరెస్టు అయిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, జోరు వీరయ్యా, చిట్టె లింగయ్యా, చెవ్వ వెంకన్న, జైపాల్‌రెడ్డి, కూస సుదర్శన్, కోల విజయ్, గుంజ రమేష్, మౌనిక్‌రెడ్డి, కుండె రవి తదితరులు ఉన్నారు.

## నూతన దంపతులకు నాయకులు ఆశీర్వాదం

**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**
మండలంలోని పాతముగ్ధంపురం గ్రామంలో నూతన దంపతులను బిఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన జన్ను కళ-సాంబయ్య దంపతుల కుమారుడు జన్ను రమేష్-పూజితల వివాహ వేడుకలు శనివారం జరిగాయి. ఈ మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డిలు వారిని ఆశీర్వదించారు. వీరి వెంట చిర్ర కుమారస్వామి, కన్నం వెంకన్న, కొనకటి రమేష్, సదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, శంకేషి రంజిత్, మాదాటి కుమారస్వామి, ఎర్ర రాజిరెడ్డి, పెద్దారపు రమేష్, వంగాల రాగసుధ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి వార్త

### ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



**జఫర్‌గడ్, జూలై 8 ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని కడియం అభిమానుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు కేక్ కట్‌చేశారు. అంతేకాకుండా మండలకేంద్రంలో కడియం జన్మదినం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి కేక్‌లు కట్‌చేసి ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, పార్టీ జిల్లా నాయకులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, అయోధ్య యాదగిరి, అన్నపు అశోక్, సర్పంచ్‌లు అనిత సుధాకర్‌బాబు, మంద మల్లయ్య, శ్రీదేవి, పెద్దిరెడ్డి, సంపత్‌రెడ్డి, కడియం యువసేన నాయకులు నాగరాజు, సారంగం హరి పాల్గొన్నారు.

### దివ్యాంగుల తరుపున నిత్యావసర వస్తువుల పంపిణీ

**కొడకండ్ల, జూలై 8 ప్రభాతవార్త :**
మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని భారత చంద్రకళ, తండ్రి



మల్లయ్య దివ్యాంగురాలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకుని మృతురాలు ఇంటికి వెళ్లి మృతురాలు అన్న యాదగిరిని నియోజకవర్గ అధ్యక్షుడు శీల అంజయ్య ఆధ్వర్యంలో కలిసి పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం నిత్యావసర వస్తువులను అందచేశారు. కార్యక్రమంలో రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, దిండిగల వెంకన్న, మద్దికుంట్ల స్వామి, గాదరి యాదగిరి, రెడ్యానాయక్, నర్రా సోమన్న, యాట పరుశరాములు, లక్ష్మణ్ దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

### అప్పల బాదతో రైతు ఆత్మహత్య

**చెన్నారావుపేట, జులై 8, ప్రభాతవార్త**
అప్పుల బాదతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాల ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలు(46) అనే రైతు తనకున్న పంట భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. ఈ క్రమంలో పెట్టుబడి పెట్టిన పంట దిగుబడి రాక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారన్నారు. అటు వ్యవసాయంలో నష్టాలు, కుటుంబ పోషణ భారం కావడంతో శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారన్నారు. వెంటనే స్థానికులు వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ బాలు ఆదే రాత్రి మృతిచెందారని మృతుడి భార్య రమ, ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తెలిపారు.




## మోడీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*



వరంగల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి హాజరయ్యే బహిరంగ సభకు జయశంకర్ భూపాలపల్లి పట్టణ అద్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆద్వర్యంలో బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బీజేపి రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తీరెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమాల గడ్డ ఓరుగల్లుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి బహిరంగ సభను విజయవంతం చేయటం కోసం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, బట్టు రవి, దొంగల రాజేందర్, దొంగల కుమార్, మందల రఘునాథ్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి, నాయకులు తోట ఓదెలు, మనోహర్‌రెడ్డి, కోరే సుధాకర్, కడారి మాలతి, బూర పద్మ, జోగుల కుమార్, సూరమైపాల్, బోరం రాజయ్య, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

*భూపాలపల్లిరూరల్, జూలై08, ప్రభాతవార్త*



భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జీ రెహమాన్ అన్నారు. పట్టణంలోని సర్వే నెంబర్ 280లో గత ఆరుమాసాలుగా సుమారు 3 వేల మంది పేదలు గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న క్రమంలో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడచినా పేదల కష్టాలు మాత్రం తీరటం లేదని, ప్రాథమిక హక్కులు సైతం కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ఆద్వర్యంలో చేపట్టిన గుడిసె వాసుల పోరాటం కొనసాగించి పట్టాలు వచ్చే వరకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొతుకు ప్రవీణ్, క్యాతరాజు సతీష్, నేరెల్ల జోసప్, వేముల శ్రీకాంత్, జడల రాజేశ్వరి, పీక రవి, ఎండి షాబిర్, గడ్డం స్వరూప, పల్లెర్ల రజిత పాల్గోన్నారు.

## వైఎస్సార్ సంక్షేమ పథకాలు షర్మిలతోనే సాధ్యం

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*

వైఎస్సార్ సంక్షేమ పాలన షర్మిలతోనే సాధ్యమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకొని కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు వైఎస్ షర్మిలతో రాజకీయ పరిస్థితులపై చర్చించారు.



## భద్రాచలం రామునికి కోటి తలంబ్రాలు

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*



పవిత్రక్షేత్రం అయిన భద్రాచలంలో 2024లో జరుగబోయే శ్రీసీతారాములు కళ్యాణ మహోత్సవంకు కోటి తలంబ్రాల కోసం నారు పోసి వడ్లు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా నారు పోసే వడ్లను రాములు వారి పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధాన్యంను శుద్ధి చేసి వేద పండితుల సమక్షంలో పూజలు నిర్వహించినట్లు శ్రీరామదాసు భక్త మండలి రామదాసు తిరుపతి తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ఈవో రమాదేవి, ఏఈఓ శ్రావన్‌కుమార్, రామక్రిష్ణప్రసాద్, అనిల్, హనుమంతరావు, పున్నంచందర్, సాయి పాల్గోన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు టీపీసీసీ మెంబర్ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిధిగా హాజరై వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, బట్టు కర్ణాకర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, మందల రాజిరెడ్డి, ఉడుత మహేందర్, తోట రంజిత్, రజనీకాంత్, శ్రీనివాస్, వెంకీయాదవ్, కిషోర్‌రెడ్డి, సురేష్, మహేష్, చారి, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

## ఈనెల 10 నుండి గ్రంధాలయ వారోత్సవాలు

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 10 నుండి 15 వరకు పాఠశాల స్థాయి గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈనెల 10 నుండి 15 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## నేరాల అదుపునకు సీసీ కెమెరాల ఏర్పాటు

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*

నేరాల అదుపునకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలోని రామాలయం వెనక వీధిలో కాలనీ వాసులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై సీఐ రాంనర్సింహారెడ్డి అవగాహన కల్పించారు. కాలనీవాసులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం పట్ల అభినందించారు. సీసీ కెమెరాల వలన నేరాలను నిరోదించటం జరుగుతుందని, నేరస్తులను సైతం అతి తొందరలో దొరకటానికి వీలు అవుతుందని అన్నారు. పట్టణంలోని ఇతర కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



## మరోసారి నన్ను ఆశీర్వదించండి

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

*సీరోలు, జూలై8, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసింది నేనేనని మరోసారి నన్ను రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరిగూడెం, గోపాతండా, బిల్యాతండా, తాళ్లసంకీస, ఊక్లతండా, నడిమితండ, వస్రామ్‌తండా, భూక్యతండాల్లో ఎమ్మెల్యే తన ప్రచార యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సిసిరోడ్ల నిర్మాణం, బిటిరోడ్డు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు ప్రతి తండాను గ్రామపంచాయతీగా చేయడమే కాకుండా రోడ్డు సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం కల్పించానని మరోసారి నన్ను ఆశీర్వదించాలన్నారు. అదేవిధంగా రూ.30లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు, రూ.40లక్షలతో గోదాం నిర్మాణానికి శంకుస్థాపన, రూ.60లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రజలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్, సిఎం రిలీఫ్‌ఫండ్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లనిర్మాణంతోపాటు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని తద్వారా బిఆర్‌ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, కురవి ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, తొట లాలయ్య, సీరోలు తహాశీల్దారు విజయ్‌కుమార్, ఎంపిడివో సరస్వతి, సొసైటి చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ కాలం వెంకట్‌రెడ్డి, పెద్ది వెంకన్నగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

*మహబూబాబాద్ రూరల్, జూలై8, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. గత నెల 26నుండి ఈనెల 31వరకు రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పఠనోత్సవంలో భాగంగా ఈ నెల 10నుండి 15వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న పిల్లలతో పుస్తకపఠనం, 11న ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ, 12,13న పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు సేకరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. 14న విద్యార్థులతో పేపర్‌కటింగ్స్, ఫజిల్స్, రిడింగ్‌కార్డ్స్, అభ్యసన సామాగ్రి తయారుచేయాలని తెలిపారు. 15న చివరిరోజు తల్లిదండ్రుల సమావేశంలో పిల్లలతో పుస్తకపఠనం పోటీలు నిర్వహించాలని తెలిపారు. పిల్లలందరు పెద్దసంక్యలో పాల్గొనేలా చూడాలని తెలిపారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె

*మరిపెడ, జూలై8, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్, బిల్‌కలెక్టర్, మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మండల గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిబ్బంది శనివారం మరిపెడ మంల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం వారిని చర్చకు పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణను తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీ కార్మికులు ఎంతగానో కృషిచేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. యాకుబ్‌పాషా, అలువాల యాదగిరి, నరేష్, మహేష్, వేణుగోపాలచారి, వెంకన్న, నగేష్, యాకయ్య, నర్సయ్య, వెంకన్న, యాకుబ్, మల్లయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు

**-శంకర్‌నాయక్ ఎమ్మెల్యే టికెట్‌పై సొంత పార్టీ నాయకుల విభేదం-అవినీతిలో రాష్ట్రంలోనే ప్రప్రథముడని విమర్శ**

**-శంకర్‌నాయక్ వద్దు.. కొత్త అభ్యర్థి ముద్దు నినాదంతో ముందుకు**



*మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)*

గత రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్న బానోత్ శంకర్‌నాయక్ అవినీతిపరుడని భూదందాలు చేస్తూ ప్రజలను విస్మరిస్తున్నాడని సొంతపార్టీకి చెందిన నాయకులు విమర్శిస్తు న్నారు. మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో శనివారం స్థానిక మామిడితోటలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల రహస్య సమావేశం జెర్రిపోతుల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోని మహబూబాబాద్, పెద్దగూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురుకు చెందిన కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. మాజీ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న మాట్లాడుతూ.. శంకర్‌నాయక్ వద్దు.. కొత్త అభ్యర్థి ముద్ద అనే నినాదంతో సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి హాజరైన ముఖ్య నాయకులందరు ముక్తకంఠంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త అభ్యర్థిని బిఆర్ఎస్ పార్టీ సూచించాలని అప్పుడే గెలుపుకు సుగమమం అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలను, పార్టీ కార్యకర్తలను వదిలి తన ఇష్టారాజ్యంగా పరిపాలిస్తూ రౌడీలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే పట్ల అసహనం వ్యక్తం చేశారు. 2014ఎన్నికల్లో శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ సిఎం కేసీఆర్ నిరాకరించినా ప్రస్తుత ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు శంకర్‌నాయక్‌కు టికెట్ ఇప్పించి ఒప్పించి టికెట్ ఇప్పించారన్నారు. అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే అసభ్యజాలాన్ని ఉపయోగిస్తూ పార్టీ నాయకులను, కార్యకర్తలను కించపరిచే తీరును ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారన్నారు. అంతేకాకుండా అధికారుల పట్ల కూడా ప్రవర్తించిన తీరును నియోజకవర్గ ప్రజలు గమనించారన్నారు. ఇటువంటి వ్యక్తికి మరోమారు పార్టీ టికెట్ ఇస్తే ఓటమి ఖాయం అని అన్నారు. అమర్యాద, అసభ్యకర, అవినీతి ఎమ్మెల్యే రాష్ట్రంలోనే ప్రప్రదమునిగా శంకర్‌నాయక్‌ను చెప్పుకోవచ్చన్నారు. నియోజకవర్గంలోని ఏ తండాకు, గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే పట్ల నిరసన గళాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన ఉద్యమకారులను గుర్తించకుండా వారిని అణిచివేసే దోరణిలో పాలన కొనసాగించాడని తీవ్రస్థాయిలో తెలంగాణ ఉద్యమకారులు సైతం విమర్శిస్తున్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, హరినాయక్, నాయకులు నిమ్మల శ్రీను, ఆరెంపుల విజయమ్మ, కేసముద్రం సర్పంచ్ బట్టు శ్రీను, మంగళంపల్లి కన్న, మాదరబోయిన యాకయ్య, జిలుకర యాలాద్రి, కరుణాకర్‌రెడ్డి, పుచ్చకాలయ రామకృష్ణ, దేవేంద్రచారి, ఐలి సంతోష్‌గౌడ్, ఎడ్ల రమేష్, విజయ్, లింగన్న, మడత వెంకన్న, వెంకటాద్రి, రాము, మహేందర్‌రెడ్డి, మత్తుల మల్లూర్, కొప్పు శ్రీను, వెంకట్‌రెడ్డి, మురళి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

-----

## కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)*

గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఏండ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌తో కలిసి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వస్తే మా బతుకులు మారుతాయని వారు ఎంతగానో ఆశపడ్డారని, తొమ్మిది సంవత్సరాలు పూర్తిచేసుకొని దశాబ్ది ఉత్సవాలు చేసుకున్నారు గాని కార్మికులకు కనీస వేతనంగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కరించని యెడల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు రుజ్వీన, యాకమ్మలు సంఘీబావం తెలుపగా వీరన్న, విజయ్, నరేందర్, సురేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్, జూలై8, (ప్రభాతవార్త)*

మహబూబాబాద్ మున్సిపాలిటిలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్, జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్‌లు మార్కెట్ ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతుల పక్షపాతిగా ఉంటూ ఏక కాలంలో రైతులకు మొత్తం రుణమాఫీ చేసిన మహాఘనుడు అని కొనియాడారు. . ప్రస్తుత పాలకులు ఆ పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పాదయాత్ర ద్వారా వేల కిలోమీటర్లు నడిచి ప్రతి పల్లెల్లో రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల బాధలను అడిగి తెలుసుకొని వారికి ఉపయోగపడే సంక్షేమ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టి వారి సమస్యలను తీర్చాడన్నారు. బీద విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి ఎంతోమందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాంటి మహనుబావుడు ఈ రోజు లేకపోవడం బాధాకరం అన్నారు. మళ్లీ ఆ పాలన రావాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటనాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, వెన్నమల్ల వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, రాష్ట్ర కిసాన్‌సెలన కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య, తిప్పర్తి శ్రీధర్, ప్రసాద్, రియాజ్ అన్సారి, శంకర్, యుగందర్, శేఖర్‌యాదవ్, భాస్కర్, తోట వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గోబ్యాక్ అంటూ సిపిఐ నిరసన




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై8, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశావని వస్తున్నావని మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కుపరిశ్రమను ఎందుకు నెలకొల్పలేదన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని గత 40ఏళ్లగా సిపిఐ పోరాటం చేస్తుంటే 20వేల కోట్ల కోచ్‌ఫ్యాక్టరీ గుజరాత్‌కు తరలించి కేవలం 500కోట్ల మామూలు పరిశ్రమ నెలకొల్పడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అన్నారు. గిరిజన యూనివర్సిటీ ఊసే లేదన్నారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ పోరాటాన్ని అవమానించి ఇప్పుడు తెలంగాణకు ఏ విధంగా వస్తున్నావని ప్రశ్నించారు. ఓట్ల కోసమే మోడి తెలంగాణపై కపటప్రేమ చూపిస్తున్నారని అన్నారు. వరంగల్‌లో అరెస్ట్ చేసిన సిపిఐ నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, శ్రావణ్, శంకర్, రవీందర్, నాగార్జున, కురాకుల పాల్, చంద్రబోస్, అశోక్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎస్పీని కలసిన కురవి ఎస్సై

*కురవి, జూలై8, (ప్రభాతవార్త)*



కురవి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బైరు గోపి శనివారం జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఎస్పికి పూలమొక్కను అంద జేశాడు. 2020బ్యాచ్‌కు చెందిన ఎస్సై గోపి మొదట మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించాడు. ప్రస్తుతం కురవి ఎస్సైగా బదిలీపై వచ్చాడు.

**-ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు:**

మండలానికి నూతన ఎస్సైగా బదిలీపై వచ్చిన గోపిని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, జెడ్పిహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, బెడద విశ్వనాథం, కామిండ్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## 13న బంద్‌ను విజయవంతం చేయాలి

*కురవి, జూలై8, (ప్రభాతవార్త)*



ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో ఫీజుల నియంత్రణకై ఈ నెల 13న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు పిలుపునిచ్చాడు. ప్రైవేట్ స్కూల్లో రోజురోజుకు ఫీజులను పెంచుతూ యాజమాన్యం విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే పాఠశాలల గుర్తింపును తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, నాయకులు మహేష్, నవీన్, ప్రవీణ్, వినయ్ తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్, జూలై8, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ హైద్రాబాద్ ఆదేశానుసారం హాకింపేటలోని స్పోర్ట్స్ స్కూల్ యందు 2023-24 సంవత్సరంలో ప్రవేశానికిగాను జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించబడునని జిల్లా యువజన, క్రీడల అధికారి బి.అనిల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. నాల్గొవ తరగతి ప్రవేశానికి 1.09.2014 నుండి 31.08.2015 మద్య జన్మించిన బాలబాలికలు అర్హులని, ఐదవ తరగతి ప్రవేశానికి 1.09.2013 నుండి 31.08.2014మద్య సంవత్సరంలో జన్మించిన బాలబాలికలు అర్హులన్నారు. జిల్లాస్థాయినందు పాల్గొనే బాలబాలికలు తమ వెంట ఒరిజినల్ జనన ధృవీకరణ పత్రం, స్టడిసర్టిఫికెట్, ప్రొగ్రెస్ రిపోర్టు, ఆధార్‌కార్డు ఒక జత జీరాక్స్ ప్రతులతోపాటు 3పాస్‌పోర్టులను తీసుకరావాలని తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 12న ఉదయం 8గంటలకు జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియం నందు హాజరు కావాలని తెలిపారు.

## సైన్ కార్యక్రమాలపై అవగాహన

*మహబూబాబాద్ రూరల్, జూలై8, (ప్రభాతవార్త)*

జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ యెడాది నిర్వహించాల్సిన సైన్స్ కార్యక్రమాలపై జూమ్ ద్వారా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సిఈఆర్‌టి సైన్స్, గణితం అద్యాపకుడు సురుగు సురేష్‌బాబు మాట్లాడుతూ.. క్వాంటిటితోపాటు క్వాలిటిగా ఉండేలా ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అన్ని కాంపిటేషన్‌లకు విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రేరేపించాలన్నారు. అంతేకాకుండా ఇన్‌స్పైయిర్, ఎస్ఐసి, ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాల్లో ఎలా పాల్గొనాలి, విద్యార్థులను ఎలా తయారుచేయాలని, ఐడియాబాక్స్ ఏవిధంగా తొడ్పడుతుందనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అజాద్‌చంద్రశేఖర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యలతో

## ఓక్క వ్యక్తి అనారోగ్యంతో మృతి : ఎస్సై క్రాంతి కిరణ్

*నెల్లికుదురు, జూలై 8, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యలతో, ఒక్క వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి......మండలంలోని (1) శ్రీరామగిరి గ్రామానికి చెందిన మాదరి ప్రసాద్ (40) శుక్రవారం సమాది నిర్మాణంకోసం పనులు నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా తనకు చాతిలో నొప్పిగా ఉందని తన కూమార్తె తెలుపి,కొద్ది సమయం విశ్రాంతి తీసుకుని మరల పనులు చేస్తున్న క్రమంలో నొప్పి ఎక్కువైందని తెలుపడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజిఎంకు తరలిస్తున్న క్రమంలో మృతిచెందినట్లు, మృతుని అన్న సంజీవ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని తెలుపగా, నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన (2) భూతరాజు యాకన్న (26) ప్రతిరోజు మాదిరిగానే శనివారం బర్లను మేపటానికి పోయి,పెద్దచెర్వులో ఉన్న దేవుని బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు బర్లను మేపుకుని ఇంటికి వచ్చేవాడని శనివారం తిరిగి రాకపోవడంతో తల్లి నర్సమ్మ, అన్న శ్రీనులు వెదుకుతున్న క్రమంలో దేవుని బావి వద్దకు వెళ్ళి చూడగ మృతుని కట్టె, చెప్పులు బావివద్ద పడి ఉండటంతో గుర్తించినట్లు తెలిపారు. మృతుని అన్న శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన (3) అలువాల శంకర్ ( 38) గత కొద్ది కాలంగా కుటుంబంలో ఆర్ధిక ఇబ్బందులతో బాధపడ్తున్న క్రమంలో శుక్రవారం ఇంటినుండి వెళ్ళిపోయి ఆకేరువాగులో పడి మృతి చెందినట్లు మృతుని బార్య అలువాల మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టికెట్ వచ్చేది శంకర్‌నాయక్‌కే,గెలిచేది శంకర్‌నాయకే

## బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఐఖ్యంగా ఉండాలి

## మానుకోట గడ్డపై మూడోసారి గులాభిజెండా

## ఎగురవేద్దాం : మార్కెట్ వైస్ చైర్మెన్

*నెల్లికుదురు, జూలై 8, ప్రభాతవార్త*

మానుకోట నియోజవర్గ శాశన సభ్యులుగా రెండు పర్యాయయాలు గెలిచి,మూడో సారి గెలిసి హాట్రిక్ సాధించడానికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తరుపున బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని,కాని ఇతర పార్టీల నాయకుల మాటల విని మన ఐఖ్యత దెబ్బతినకుండా చూసుకుందామని తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....బిఆర్‌ఎస్ పార్టీని మూడోసార ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు సిద్దంగా ఉన్నారన్నారు.బిఆర్‌ఎస్ చెందిన కొందరు నాయకులు ఎమ్మెల్యేపై చేస్తున్న అసత్యపు మాటలు మానుకోవాలన్నారు.ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఏలాంటి కలమషం లేనటువంటి మచ్చలేని జనంలోని వచ్చిన నాయకుడని, ఉద్యమ సమయంలో పార్టీకోసం కష్టపడ్డ వారిని గుర్తించి నేడు పదవులు ఇచ్చిన నాయకుడని అందుకు ఉదహారణే నేడు గుండా వెంకన్నను గుర్తించి పిఏసిఎస్ పదవి ఇవ్వడం, జగన్‌ను గుర్తించి ఎంపిటీసి పదవి ఇవ్వడం ఇలా అనేక మందికి సుముచిత స్థానాలు ఇస్తూ గౌరవిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.రాబోవు ఎన్నికల్లో టికెట్ వచ్చేది శంకర్‌నాయక్‌కే,గెలిచేది శంకర్‌నాయకే అని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఐఖ్యంగా ఉండాలని,మానుకోటలో మూడోసారి గులాభిజెండా ఎగురవేసి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా,ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను చూద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గుండ వెంకన్న,కదిరే జగన్,బీముడు,దండంపెల్లి సైదులు,నామాల మహేష్,యాద రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్సార్ జయంతి

*తొర్రూరు,జూలై 8, ప్రభాతవార్త*



మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను శనివారం పట్టణ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.అనంతరం వైఎస్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళ్ళుర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ పెద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టి అన్ని వర్గాల ప్రజల కళ్ళల్లో సంతోషాన్ని నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్,మండల నాయకులు కర్ర అశోక్ రెడ్డి,రాంబాబు,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాంపల్లి రవి,వార్డు సభ్యులు మాచర్ల అరవింద్,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ధారావత్ దేవేందర్ నాయక్,షరీఫ్ నితిశ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో......**:ఇనుగుర్తి : మండలంలోని చిన్ననాగారం గ్రామంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కాంగ్రేస్ అధ్యక్షులు కూరెల్లీ సతీష్,చిన్ననాగారం గ్రామపార్టీ అధ్యక్షులు తుమ్మడపెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళ్ళర్పించి పండ్లను పంపిణీ చేశారు.అనంతరం నూతనంగా కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన నెల్లికుదురు మండలానికి చెందిన గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్,ఇనుగుర్తి మండలానికి చెందిన పార్టీ మండలాధ్యడు కూరెల్లీ సతీష్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్, వివిద గ్రామ పార్టీల అధ్యక్షులు తమ్మడపెల్లి సతీష్, గంజి రాజేందర్‌రెడ్డి,శివాజీ,రావుల మల్లేషం, మాజీ సర్పంచ్‌లు శ్రీఫాల్‌రెడ్డి,వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్, కొట్టం చరణ్, మలిశెట్టి శ్యాం,బైరు వెంకటయ్య, యాదగిరి,బత్తిని రాములు, గండు అజయ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ది బిజేపితోనే సాధ్యం

*నెల్లికుదురు, జూలై 8, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి భారత ప్రధాని నరేంద్ర మోడీతొనే సాధ్యం అవుతుందని బిజేపి రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి,మండలంలోని రత్తిరాం తండ ఎంపిటీసీ గుగులోతు మదన్‌లాల్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా ప్రధాని మోడీ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడం శుభపరిణామం అన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. శుక్రవారం హాన్మకొండలో భారత ప్రధాని నరేంద్రమోడీ సంకల్ప సభ నిర్వాహణ అనంతరం చివరి అంశమైన మోడీకి విడ్కోలు పలుకడం అనే కార్యక్రమంలో తాము పాల్గొనందుకు సంతోషంగా ఉందని,బిజేపి రాష్ట్ర యువమోర్చా తరుపున రాష్ట్రంలో బిజేపి బలోపేతానికి ఆహర్నిషలు కృషిచేయనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

*తొర్రూరు,జులై 08,ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ అడిషనల్ డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ రేగురి వెంకన్న,లయన్స్ సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు వజినపల్లి శైలజ కోరారు.శనివారం లయన్స్‌క్లబ్ తొర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో క్లబ్ జిఎస్టి చైర్‌పర్సన్ నీలిమ జన్మదిన సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు రెయిన్‌కోట్లు,చాక్లెట్లు,బిస్కెట్లలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థి దశ నుండే తమ లక్ష్యాలను ఏర్పరుచుకొని సాధించడానికి కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ నాగవాణి,ఫాస్ట్ ప్రెసిడెంట్ రేగురి శ్రీదేవి,ప్రధాన కార్యదర్శి తుమ్మూరు శ్రీదేవి రెడ్డి,కోశాధికారి సోమ రజిని,నీలిమ,లయన్ సోమ రాజశేఖర్,పాఠశాల ఎచ్ఎం గుంటుక యాకయ్య ఉపాధ్యాయుని, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు రోడ్డులోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కంటి పరీక్షలు నిర్వహించి కేటరాక్ట్ ఉన్నటువంటి వారిని ఆసుపత్రి వారు వారి స్వంత వాహనంలో తీసుకువెళ్ళి ఆపరేషన్లు చేసి తీసుకువస్తారని ఆల్ పెన్షనర్స్ అషోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎల్‌వీ ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉచితంగా మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తారని, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డులు కలిగిన వారందరూ అర్హులని, కావున కంటి శిబిరంకు వచ్చునప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకురావాలని తెలిపారు. కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, బదరీ నాథ్, కిషన్‌రావు, కన్నయ్య లాల్, రాంబాబు, రామకృష్ణం రాజు, దుర్గాప్రసాద్, టీ.శివప్రసాద్, సుబ్బయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా శాశ్వత సభ్యత్వ నమోదు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధమైన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాచర్ల రామచంద్రయ్య శాశ్వత సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణులు అయిన జయభారతి ఆసుపత్రి యజమాని డా.సుదర్శన్‌రావుకు మొదటి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య మాట్లాడుతూ .. మార్కండేయ పద్మశాలి సంఘ సభ్యులందరూ తప్పనిసరిగా సంఘం సభ్యత్వం తీసుకోవాలని సమాజంలో పద్మశాలీల ఐక్యతను చాటిచెప్పాలని అన్నారు. అదేవిధంగా పద్మశాలి యువత అన్ని రంగాల్లో రాణించాలని, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలను పాలకపక్షాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, మన ఐక్యతను అన్ని రాజకీయ పక్షాలకు తెలిసే విధంగా సభ్యత్వాల ద్వారా తెలియజేయాలన్నారు. నమోదు కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరి మంచుకట్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరి యలగందుల రాజేశ్వరరావు, భద్రాచలం మండల అధ్యక్షులు అనుముల గంగాధర్‌రావు, కోశాధికారి జీ.శ్రీనివాసరావు, తుమ్మ చంద్రశేఖర్, చలమాల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని శనివారం ఫారెస్టు చెక్‌పోస్టు నందు బ్రిడ్జి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనపడ్డారు. వారిని ఆపి పరిశీలించగా కంగారు పడ్డారు. వివరాలు ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెప్పడంతో తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభ్యమైంది. వీరిని వెంటనే అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ .. మల్కనగిరి జిల్లాకు చెందిన రాజా బిసారి, రాజేష్ విశ్వాస్ అనే ఇద్దరు వ్యక్తులు ఓఆర్ 10ఎఫ్ 4792 అనే నెంబర్ గల మోటార్ సైకిల్‌పై ఒడిస్సా ప్రాంతం సరిహద్దుల నుండి కొనుగోలు చేసి హైద్రాబాద్‌లో అమ్మేందుకు తీసుకువెళ్తున్నట్లు పట్టుబడ్డ నిందితులు తెలిపారు. పట్టుబడిన గంజాయి బరువు 20 కిలోలు ఉందని, దీని విలువ సుమారు రూ.4లక్షలు ఉంటుందని, వీరిపై సీఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పాఠశాలలను సందర్శించిన డిఇఓ

**గూడూరు, జూలై 8, ప్రభాతవార్త**

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాధికారి రామారావు శనివారం సందర్శించారు. తొలుత మండలంలోని అప్పరాజుపల్లి యుపిఎస్‌ను సందర్శించిన డిఇఓ ఆ తర్వాత జగన్నాయకులగూడెం, పొనుగోడు, గూడూరు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, రికార్డుల నిర వ్హణ తీరును పరిశీలించిన డిఇఓ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలను కోరారు. ఈ సందర్భంగా గూడూరు బాలికల ఉన్నత పాఠశాలలో కొన్ని పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష నిర్వహించారు. ఎన్‌రోల్‌మెంట్ తగ్గడానికి



గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విశయంలో హెచ్ఎంలు ప్రత్యేక ధృష్టి సారించాలని, విద్యార్థుల తల్లిదం ద్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలకు రప్పించాలని కోరారు. డిఇఓ వెంట ఎస్ఆరీ ్వ చంద్రశేఖర్‌ఆజాద్ ఉన్నారు.




## 10న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు పోటీలు

**గూడూరు, జూలై 8, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ ్ట్స పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశాల కొరకు ఈనెల 10న స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీదేవి తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో నాల్గవ తరగతిలో ప్రవేశం కొరకు గత విద్యాసంవత్సరంలో 3వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు (1.9.2014-31.8.2015 మధ్య జని ్మంచిన వారు), 5వ తరగతిలో ప్రవేశం కొరకు గత విద్యా సంవత్సరం నాల్గవ తరగతి ఉతీ ్తర్ణులైన విద్యార్థులు (1.9.2013-31.8.2014 మధ్య జన్మించినవారు) అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు స్టడీ, పుట్టినతేదీ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, వివరాల కొరకు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నిర్మలలను సంప్రదించాలని ఎమ్మీఓ తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ జయంతి

**గూడూరు, జూలై 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం దివంగత ఎపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకను నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని గుండెంగ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడ ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్‌పార్టీకి వైఎస్ఆర్ అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, గూడూరు-1 ఎంపిటిసి కత్తి స్వామి, యాకుబ్‌పాషా, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, ఎండి రసూల్, మండల మల్లేష్, కన్నెబోయిన వెంకన్న, లక్ష్మణ్, బాలు, యాకయ్య, వెంకన్న, గంగయ్య, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సీతానాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఫోటోగ్రాఫర్ సూత్రపు హరీష్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యం అందజేసారు.



## శంకర్‌నాయక్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



**కేసముద్రం, జూలై 8, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డిలు అన్నారు. కేసముద్రంలో శనివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో శంకర్‌నాయక్ చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సేవలతో ప్రజాదరణ పొందుతుండగా అది జీర్ణించుకోలేని కొంతమంది అర్థం లేని విమర్శలు చేస్తున్నారన్నారు. ముచ్చటగా మూడవ సారి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్న శంకర్‌నాయక్‌పై లేనిపోని అబాండాలు వేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు అనునిత్యం చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం నుండి శంకర్‌నాయక్‌కు భరోసా లభించిందని, దీనిని భరించలేని కొంతమంది క్రమశిక్షణారాహిత్యంగా విమర్శలు చేస్తున్నారన్నారు. దీనిని తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఇకముందు కూడా అర్థంలేని విమర్శలను కొనసాగిస్తే పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోబోరన్నారు. ఈ వ్యవహారశైలి పార్టీని విచ్ఛిన్నం చేయడానికి తప్ప పార్టీ శ్రేయస్సుకు ఉఊపయోగపడదన్నారు. పార్టీలో అందరు ఐక్యంగా ఉండి మహబూబాబాద్ నియోజకవర్గంలో మరోమారు బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో కమటం శ్రీనివాస్, గుగులోతు వీరు, సట్ల వెంకన్న, ఆగె వెంకన్న, కొమ్మ రాహుల్, చందు, సర్పంచ్‌లు స్వరూపసోమయ్య, వాణి రవీందర్‌రెడ్డి, సరితరమేస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌సిపిఎస్‌ఇయు పోస్టర్ల ఆవిష్కరణ



**కేసముద్రం, జూలై 8, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈనెల 16 నుండి జరపతలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్లను శనివారం కేసముద్రంలో ఆవిష్కరించారు. ఈమేరకు ఎమా ్మర్సీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రా ష్ట్ర భాధ్యులు రవిచంద్ర, రవిలు మాట్లాడుతూ సంకల్ప రథయాత్ర మహబూబాబాద్ జిల్లాలోకి ఈనెల 20న ప్రవేశిస్తుందని, జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై రథయాత్రను జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్, రవీందర్, యాదగిరి, నర్సి ంహరాజు, మోహనకృష్ణ, వినోద్‌కుమార్, రఫీక్, లక్ష్మినర్సి ంహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య కారుడికి డాక్టరేట్

**గూడూరు, జూలై 8, ప్రభాతవార్త**



కవిగా, సాహిత్య విశ్లేషకుడిగా అంచెలంచెలుగా ఎదుగుతు, పలు సాహిత ్య పురస్కారాలు అందుకుంటున్న యువ కవి తండ హరీష్‌గౌడ్ తాజాగా మరో పురస్కారాన్ని స్వంతం చేసుకున్నాడు. గూడూరుకు చెందిన తండ హరీష్‌గౌడ్ వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే తెలుగు సాహిత్యం పట్ల అతనికి ఉన్న మక్కువను తన కవితల ద్వారా ప్రజల ముందు ఉంచుతూ పలువురి మన్ననలు పొందుతూ వస్తున్నాడు. తాను ఎంచుకున్న రంగంలో పిహెచ్‌డి సాధించాలన్న పట్టుదలతో ఇటీవల దానిని కూడా పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం అందుకున్నాడు. ఈ క్రమంలో ఈనెల 7న హరీష్‌గౌడ్‌కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ ఉసా ్మనియా విశ్వవిద్యాలయ తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు పర్యవేక్షణలో 'సంకిరెడ్డి నారాయణరెడ్డి కవిత్వం, విమర్శ-పరిశీలన' అనే అంశంపై పిహెచ్‌డి పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన క్రమంలో తనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. తెలుగు సాహిత్య రంగానికి సంబంధించి డాక్టరేట్ పురస్కారం అందుకున్న హరీష్‌ను బంధుమిత్రులు అభినందించారు.

## హక్కు పత్రాలకు డబ్బులివ్వకండి

**గంగారం, జూలై 8, ప్రభాతవార్త**

మండలంలో తాజాగా ప్రభుత్వం జారీ చేసిన హక్కు పత్రాలు పొందిన ఆదివాసీ పోడు రైతులు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వాల్సిన పని లేదని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు కోరారు. హక్కు పత్రాలను ఆదివాసీ రైతులకు అందజేసినందుకు కొంతమంది వారి నుండి రూ.500 నుండి వేయి రుపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తన ధృష్టికొచ్చిందని, అనేక సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులను గురి ్తంచి ప్రభుత్వం జారీ చేసిన హక్కుపత్రాలకు డబ్బులు వసూలు చేయడం సరైందికాదన్నారు. హక్కు పత్రాలు మంజూరైన పోడు రైతులు ఎవరు కూడా ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బుల కోసం వేధిస్తే తన ధృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను సది ్వనియోగం చేసుకుంటూ ఆదివాసీలు విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఎంపిపి కోరారు.

## గంగారం ఎస్ ఐగా దిలీప్

**గంగారం, జూలై 8, ప్రభాతవార్త**



గంగారం ఎస్ఐగా దిలీప్ శనివారం భాధ్యతలు చేపట్టారు. గూడూరు రెండవ ఎస్ఐగా విధులు నిర్వహించిన దిలీప్‌ను ఇటీవల జరిగిన బదిలీల్లో గంగారం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఉపేందర్ బయ్యారం బదిలీ కాగా నూతనంగా వచ్చిన దిలీప్ శనివారం విధుల్లో చేరి భాధ్యతలు చేపట్టారు.

## మూడవరోజుకు చేరిన పంచాయతి ఉద్యోగుల సమ్మె

**కేసముద్రం, జూలై 8, ప్రభాతవార్త**



మండలంలోని గ్రామపంచాయతి ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి మూడోరోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన అంగన్‌వాడీ టీచర్లు, సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్‌లు సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతి సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలను అమలు చేయాలని, న్యాయమైన వారి కోర్కెలన్నింటిని ప్రభుత్వం పరిశీలించి సానుకూల చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. సమ్మె శిబిరంలో జాటోతు మంగీలాల్, గంధసిరి వెంకటేశ్వర్లు, కొమ్ము ప్రమోద్, చిర్రు, శివ, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రధాని మోడీ

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగ్ మహానగరంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హెలి కాప్టర్‌లో మామునూర్ హెలిపాడ్‌కు చేరుకున్న భారత ప్రధాని నరేంద్రమోడికి హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తాపట్నాయక్, పీ.ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ.రంగనాథ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ 1.36 గంటలరుకు ఓరుగల్లు ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీభద్రకాళి అమ్మవారి ఆలయ ఆవరణంకు చేరుకున్న ప్రధాని నరేంద్రమోడికి ఆలయ అర్చకులు అధికారులు, పూర్ణికుంభంతో వేదమంత్రాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రధాని ఆలయ ఆవరణంలోని గోశాలనందు గో సేవలో పాల్గొని



గోవులకు గ్రాసాన్ని స్వయంగా తినిపించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ప్రధానికి తీర్ధ ప్రసాదాలు అందించి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అక్కడి నుంచి హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చేరుకొని విజయసంకల్ప బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై



సౌందర్యరాజన్, కేంద్ర మంత్రి జీ.కిషన్‌రెడ్డి, బిజెపి అగ్రనేతలు, ఎన్పీజీ బృందం, నగర పోలీస్ కమీషనర్, ఏవి నంగనాథ్, కలెక్టర్లు పీ.ప్రావీణ్య, సిక్తాపట్నాయక్, మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషా, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, కార్యనిర్వాహణాధికారి శేషు భారతి, ఆలయ అర్చకులు వరంగల్ తూర్పు బిజెపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణీకులకు, సీనియర్ సిటిజన్‌లకు టీఎస్‌ఆర్‌టీసీ గొప్ప అవకాశం

**-జనగామ డిఎం వి.జ్యోత్స్న**



**జనగామటౌన్, జూలై 8 ప్రభాతవార్త :**

మహిళా ప్రయాణీకులకు, సీనియర్ సిటిజన్‌లకు టీఎస్‌ఆర్‌టీసీ గొప్ప అవకాశం కల్పించిందని జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా డిఎం మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రయాణీకుల ఆర్థికభారం తగ్గించేందుకు 55నుంచి 60కిలోమీటర్ల పరిధిలో అందుబాటులోకి తెచ్చిన 'టి-9 టికెట్' సమయాల్లో టీఎస్‌ఆర్‌టీసీ మార్పులు చేసింది. పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్లకోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9నుంచి రాత్రి 9గంటల వరకు వర్తిస్తుందని ప్రకటించింది. గతంలో ఉదయం9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకే ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేది. ప్రయాణీకుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్‌ను సాయంత్రం 6నుంచి రాత్రి9గంటల వరకు పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఎక్స్‌ప్రెస్ బస్‌లో కూడా రూ.20 కాంబి టికెట్ చెల్లించి కూడా ప్రయాణించే సదుపాయం కల్పించారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.

## పాలకుడిని కానే కాదు.. సేవకుడిని కూడా..

**-ట్రాక్టర్ నడిపి చ్తెత సేకరించిన సర్పంచ్ నాయిని**



**కాటారం, జూలై 8, ప్రభాతవార్త**

నేనే పాలకుడిని మాత్రమే కాదు..సేవకుడిని కూడా అంటూ ఇటీవలే ఇంచార్జ్ సర్పంచ్‌గా నియిమితులైన నాయిని శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా కాటారం గ్రామ పంచాయతీలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న సందర్భంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ఇంచార్జ్ సర్పంచ్ నడిపి చెత్తను తొలగింపజేసే ప్రయత్నం చేశారు. వర్షాకాలం తలపిస్తున్న నేపధ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుడదన్నా నెపంతో ఎక్కడ వేసి గొంగడి అక్కడే అన్న చందంగా చెత్తపేరుకా పోయి ఉండడంతో తొలగింపజేసే ప్రయత్నం చేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరీ చేయాలి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏమైందీ..?**

**-సింగరేణీ సంస్థను ప్రయివేటు పరం చేసే యోచనలో కేంద్రం**



**చిట్యాల, జూలై 8, ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడీ కాజీపేటకు కంటితుడుపు చర్యగా వ్యాంగిండ్ల తయారీ ఫ్యాఖ్టరీని మంజూరి చేసి కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేసి మరిచారని ఎమ్మెల్యే గంకరగ వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని మరచి, సిరుల తిల్ల సింగరేణిని ప్రయివేటు పరం చేసే యోచనలో కేంద్రం ఉందని ఆయన మండి పడ్డారు. శనివారం మండలకేంద్రంలోని క్యాంపు కార్యాయలంలో మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో ఎంపపిఇ దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, నాయకులు పెరుబాండ్ల రవీందర్, రమణాచారి, బుర్ర రాజు, బుర్ర శ్రీధర్, సరోజన, రవీందర్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం



**జనగామటౌన్, జూలై 8 ప్రభాతవార్త :**

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం శనివారం మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు నందు రైతులకు, వ్యాపారులకు, వినియోగదారులకు రూ.5లకే భోజనం పెట్టేందుకు కమిటీ సమావేశంలో ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించడం జరిగిందని, స్టడీ టూర్ వెళ్లుటకు ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి వెళ్లుటకు తీర్మానించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో పదోన్నతితో వచ్చిన కార్యదర్శి గ్రేడ్-3 ఎస్.శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె.నాగేశ్వర శర్మ, మాలరాజు, కమిటీ సభ్యులు, శివరాత్రి రాజ్‌కుమార్, కమిటీ సభ్యులు నూనెముంతల యాకస్వామి, కమిటీ సభ్యులు బస్వగాని బాలమల్లేశ్, కమిటీ సభ్యులు ఋషిగంపల ఆంజనేయులు, కమిటీ సభ్యులు, ధర్మ జయప్రకాష్‌రెడ్డి, కమిటీ సభ్యులు అజ్మీర మంగమ్మ, కమిటీ సభ్యులు సుదగాని సంజీవ, మాశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోటో 2.1

## దేశ ప్రధాని నరేంద్రమోడీ కారన జన్ముడు

**వరంగల్ జూలై8 ప్రబాతవార్త:**

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకు పోతుందని కారు, కాంగ్రెస్ ఒకే గూటి పక్షుల్లా బిజెపిపై అసత్య ప్రచారాలకు పాల్పడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబుఅన్నారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు బారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంధర్బంగా కుసుమ సతీష్ బాబు ఘనంగా స్వాగతించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ పర్యటనతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చిందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల్లో అభిమానం రెట్టింపు అయ్యిందని అన్నారు.అభివృద్ధిలో పెద్దపీట:రాష్ట్ర స్థాయిలో 6100కోట్ల అభివృద్ధి పనులకు శంఖు స్థాఫన చేస్తే ఒక్క వరంగల్‌కు 500కోట్లతో గూడ్స్ వ్యాగన్ తయారీ కేంద్ర కర్మాగారానికి కెటాయించడం గర్వకారణం అన్నారు. రాష్టంలోని ప్రతి గ్రామానికి ప్రతి రైతుకు విధ్య వైద్యం వానిజ్య వ్యాపారం వర్గాలతో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ నిధులు కెటాయించడం నరేంద్ర మోడీకే సాధ్యం అవుతుందని అన్నారు. తనోప్పక ఇతరులను నొప్పించకుండా వివిరించిన వైకరి ప్రజలను మంత్ర ముగ్ధులను చేసిందని అన్నారు. రాష్టంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

# కేసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేయలేదనడమే పెద్ద అబద్ధం

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

**ప్రభాతవార్త- హన్మకొండ:**

కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేయడం లేదనటం కన్నా పెద్ద అబద్దం ఏమైనా ఉంటుందా అని ప్రధాని వాఖ్యల్లో ఏమాత్రం నిజం లేదని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ అమ్మవారు భద్రకాళి పేరు తీసుకొని ప్రధాని మోడీ అపవిత్రమైన మాటలు మాట్లాడారు. భద్రకాళి శాపం కిచ్చితంగా బిజెపికి తగులుతుందన్నారు. హెలిక్యాప్టర్ పై నుంచి చూసినా తెలంగాణ అభివృద్ధి కనిపిస్తుంది పీఎం స్థాయిలో ఉండి పట్టపగలు పుక్కిటి పురాణం చదివి వెళ్ళిపోతావా, అవినీతి పరుగుల గుండెల్లో



కేసిఆర్ నిద్రపోతారన్నారు. మా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తే మీ మనుషులను రెడ్ హ్యాండెడ్‌గా మా పోలీసులు పట్టుకున్నారు. అందుకే మోడీకి కడుపు మంట మహారాష్ట్ర శివసేనా, ఎన్‌సీపీలను చీల్చినట్లు బిఆర్‌ఎస్‌ను చీల్చలేకపోయానే అనే అసహనంతో మోడి మాట్లాడారు. మోడీ కాదు బ్రహ్మదేవుడు వచ్చిన కేసిఆర్ నిజాయితీని శంకించలేరన్నారు. కేసిఆర్ నిప్పు ముట్టుకుంటే మసికాక తప్పదు ఎవరైనా తెలంగాణకు ప్రాజెక్టులు ఇచ్చే మోహం లేదు కానీ అవమానించే మాటలా అన్నారు. బిజెపికి రోజులు దగ్గర పడ్డాయి, మోడి అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలన్నారు. జన్‌సంఘ్ నుంచి మీ భావాజాలం ఉంటే ఏవి మరి బిజెపికి సీట్లు అన్నారు. వరంగల్ మేయర్ సీటు మేము గెలిస్తే బిజెపి ట్రైలర్ చూపించింది అని మోడి మాట్లాడుతున్నాడు బిజెపి ఎన్ని సీట్లు గెలిచినదో పీఎంకు తెలుసా అన్నారు. కాజిపేటలో వాగన్‌ల ఫ్యాక్టరీ అని మోడీ తప్పుదోవ పట్టిస్తున్నాడు. 520 కోట్లతో వాగన్ వస్తుందా గుజరాత్‌లో 20వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ వచ్చేసరికి ముష్టి 500 కోట్లా మోదీకి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ పౌరుషం చూపిస్తాం. బిజెపికి వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధిచెబురన్నారు. రాభోయే రోజుల్లో బిజెపి సినిమా అట్టర్ ఫ్లాప్ అవుతుందన్నారు.